జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

కృష్ణ సోమవారం 16 ఫిబ్రవరి 2026 సంపుటి : 01 సంచిక : 25 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ట్రేడ్ డీల్స్‌లో సాధికారికంగా చర్చించే స్థాయికి భారత్ ఎదిగింది

- ఇప్పుడు కాకుంటే, ఎప్పుడూ కాదు అనే బలవంతపు భావన నుంచి ఈ కేంద్ర బడ్జెట్ రాలేదు
- దేశంలో తయారీరంగం, సేవారంగం, ఎంఎస్ఎంఈ పరిశ్రమలు బలోపేతం అయినందు వల్లే భారత్‌కు ఈ సాధికారత లభించింది
- భారత్ ఇప్పటికే 38 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల(ఎఫ్‌టీఏ)ను కుదుర్చుకుంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- వస్త్ర, లెదర్, రసాయన, హస్తకళలు, రత్నాలు, ఇతర రంగాల్లోని భారతదేశ ఎంఎస్ఎంఈలకు విదేశీ మార్కెట్లను తెరిచేందుకు ఈ ఒప్పందాలు దోహదపడతాయి



## ఏపీలోని ప్రజలకు సూపర్ న్యూస్

ఉచిత విద్యుత్ పథకం అమలుకు డేట్ ఫిక్స్.. వీరందరికీ ఫ్రీ..

ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో పథకం అమలుకు సిద్ధమైంది

ఏపీలో వారికి ఉచిత విద్యుత్ అందించేందుకు సిద్ధమైంది

ఏప్రిల్ 1వ తేదీ నుంచి పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది

ఇప్పటికే కేబినెట్ దీనికి ఆమోదం తెలపగా.. ఇటీవల బడ్జెట్‌లో కూడా నిధుల కేటాయింపు పూర్తయింది.

**అమరావతి**

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మరో పథకం అమలుకు సిద్ధమైంది. ఈ మేరకు ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. చేనేతలు, మరమగ్గాల కార్మికులకు ఉచిత విద్యుత్ అందించే పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం ద్వారా చేనేతలు, పవర్ లూమ్స్‌కు ఉచిత విద్యుత్ అందించనున్నారు. చేనేతలకు - మిగతా3లో



## రష్యా చమురు కొనుగోళ్లు.. కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

- ఇంధన కొనుగోళ్ల విషయంలో రాజకీయ ఒత్తిళ్లు పని చేయవని స్పష్టీకరణ
- ఇంధన కొనుగోళ్ల అంశం జాతీయ ప్రయోజనాలపై ఆధారపడి ఉంటుందన్న జైశంకర్
- భారత్ తన వ్యూహాత్మక ప్రయోజనాలకు కట్టుబడి ఉందని వెల్లడి

## త్రిముఖ వ్యూహంతో
# ఏపీ రైజింగ్

- విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా 3 ఎకనమిక్ రీజియన్లు
- విశాఖ రీజియన్‌కు రూ.500 కోట్ల కేటాయింపు
- నీతి ఆయోగ్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలు
- కేంద్రం, ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రాజెక్టుల అమలు



**అమరావతి**

రాష్ట్రంలో ఆర్థికవృద్ధిక ప్రభుత్వం త్రిముఖ వ్యూహం అనుసరిస్తోంది. అమరావతి, విశాఖ, తిరుపతి కేంద్రాలుగా 3 ఎకనమిక్ రీజియన్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విశాఖ రీజియన్‌కు రూ.500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. దీనికోసం నీతి అయోగ్‌లో కలిసి ప్రణాళికలు రూపొందించింది. కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వం ప్రాజెక్టులకు అమలు చేయనుంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమ్మిళత అభివృద్ధి లక్ష్యంతోనే ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలో ఎకనమిక్ రీజియన్లు ఏర్పాటుకు తలపెట్టింది. విజన్ స్వర్ణాంధ్ర-2027 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలోని 3 ప్రాంతాలను గ్లోబల్ ఎకనమిక్ హబ్‌లుగా - మిగతా3లో




## రైతులకు పూర్తి రక్షణ...

- రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు: అమిత్ షా
- యూఎస్, ఈయూ వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ ఆరోపణలు ఖండించిన అమిత్ షా
- రైతు, పాడి, మత్స్య రంగాలకు పూర్తి రక్షణ కల్పించామని వెల్లడి
- యూపీఏ, ఎన్డీయే వ్యవసాయ బడ్జెట్లను పోల్చిన హోంమంత్రి
- విషయంపై చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్

## ఈ ఒప్పందం రైతులకు ద్రోహం చేయడమే

- అమెరికాతో ట్రేడ్ డీల్: ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు
- ప్రధాని మోదీకి 5 సూటి ప్రశ్నలు సంధించిన రాహుల్
- జీఎం పంటలు, సోయా, పాల రంగాలపై ప్రభావంపై ఆందోళన
- భారత వ్యవసాయంపై అమెరికా పట్టు సాధిస్తుందని హెచ్చరిక



## పేదరిక నిర్మూలన అమలుకు రూ. 1,876.23 కోట్లు

గత బడ్జెట్ తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో రూ. 143 కోట్లు కేటాయింపు


మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఆదాయ వృద్ధి, స్థిరమైన ఉపాధి అవకాశాల సృష్టిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నది



**అమరావతి**

2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,876.23 కోట్లు కేటాయించినట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 143 కోట్లు అధికంగా కేటాయించడం, స్వయం సహాయక సంఘాల మహిళల సాధికారత, గ్రామీణ జీవనోపాధుల పురోగతిపట్ల రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని - మిగతా3లో



## బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ
- నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటన
- ఫిబ్రవరి 17న ఢాకాలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు పురుష ప్రధాని రాక

# జనసేనకు భారీ విరాళం

- ప్రకటించిన పవన్ కల్యాణ్
- శివరాత్రి పర్వదినాన జనసేనకు శుభారంభం
- పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్
- పార్టీ కోసం శ్రమించే వారే తమకు ముఖ్యమని ప్రకటన



**అమరావతి**

శివరాత్రి పండుగ రోజు జనసేన పార్టీకి మరో శుభారంభం అయింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్వయంగా తొలి సభ్యత్వం తీసుకుని పార్టీకి రూ.2 కోట్ల విరాళం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే వారిని "ఉద్యమి"గా గౌరవిస్తామని తెలిపారు. పార్టీ పోరాటానికి బలం చేకూర్చి, నవతరంలో ప్రేరణ కలిగించే వారిని "సాధక్"గా, పరోక్షంగా - మిగతా3లో


# ఏపీలోని ప్రజలకు సూపర్ న్యూస్..

-మొదటిపేజీ తరువాయి

200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించనున్నారు. గత ఎన్నికలకు ముందు ఈ మేరకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫోస్టోలో కూడా ఈ విషయాన్ని పొందుపర్చారు. దీంతో అధికారంలోకి వచ్చాక ఇప్పుడు ఈ ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుంది.

**ఏప్రిల్ 1 నుంచి అమలు**

ఏప్రిల్ 1 నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఏపీ ప్రభుత్వం అమలు చేయనుంది. ఇప్పటికే అర్హులు ఎంపిక పూర్తయింది. అర్హులకు ఏప్రిల్ 1 నుంచి నిబంధనల ప్రకారం ఉచిత విద్యుత్ కల్పించనున్నారు. రాష్ట్ర బడ్జెట్లో కూడా దీనికి నిధుల కేటాయింపు పూర్తయింది. ఈ పథకం వల్ల లక్షకుపైగా కుటుంబాలు లబ్ది పొందనున్నాయని ప్రభుత్వ గణాంకాల ద్వారా తెలుస్తోంది. హ్యాండ్‌లూమ్స్ కార్మికులకు నెలకు రూ.700 వరకు, పవర్ లూమ్స్ కార్మికులకు రూ.1800 వరకు విద్యుత్ ఖర్చులు ఆదా కానున్నాయని ప్రభుత్వం



అంచనా వేసింది. రాష్ట్రంలో దాదాపు 93 వేల కుటుంబాలు చేనేత పనులు చేసుకుంటూ ఆదాయం పొందుతున్నారు. ఇక 11 వేల వరకు మర మగ్గాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరందరికీ ఉచిత విద్యుత్ పథకం వల్ల ప్రయోజనం జరగనుందని చెప్పవచ్చు. ఈ నిర్ణయంపై చేనేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**కేబినెట్ ఆమోదం**

చేనేతలకు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకానికి ఇటీవల కేబినెట్ కూడా ఆమోదముద్ర వేసింది. లబ్దిదారుల ఎంపిక కూడా దాదాపుగా పూర్తి కావడంతో.. ఏప్రిల్ 1 నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్దం చేసింది. మొత్తం 4 లక్షల మందికి ఈ స్కీమ్ ద్వారా బెనిఫిట్ జరగనుంది. ఇక చేనేత కార్మికులకు మరో కార్యక్రమం కూడా ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్దమవుతోంది. త్వరలో వారికి పింఛన్లు కూడా అందించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అలాగే థ్రిఫ్ట్ ఫండ్‌లతో చేనేతలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. థ్రిఫ్ట్ నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోంది. అటు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేనేతల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు ప్రకటించింది. వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# మళ్లీ ముద్రగడతో రాజకీయం

**కాకినాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాపు నేతల్లో ఒక కొత్త వివాదం ప్రారంభం అయ్యింది. ముద్రగడ పద్మనాభం కు జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇవ్వడంపై ఇప్పుడు ఆ సామాజిక వర్గం నేతలు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ముద్రగడ రాజకీయ నిర్ణయాలు బాగుండవని.. ఆయనను నమ్ముకొని రాజకీయాలు చేయడం అంత మంచిది కాదని వైసీపీ కాపు నేతలు చెబుతున్నారు. ఇటీవల అంబటి రాంబాబు ఎపిసోడ్లో ముద్రగడ పద్మనాభం లేఖ రాయడం పై కాపు నేతలు ఆగ్రహంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ కాపు నేతలకు అన్యాయం చేసిందంటూ చెబుతూ ఆయన రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. అయితే అది కూటమి ప్రభుత్వం కంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే సెగలు రేపినట్లు వార్తలు వచ్చాయి. అనవసరంగా ముద్రగడ పద్మనాభం ను హైలెట్ చేయడం పగదని సొంత పార్టీ నేతలే జగన్మోహన్ రెడ్డి వైఖరిపై ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.గడిచిన ఎన్నికలకు ముందు ముద్రగడ పద్మనాభం తన కుమారుడితో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముందుగా ఆయన జనసేనకు వెళ్తారని ప్రచారం నడిచింది. అయితే ఆయనతో మేలు కంటే కీడు అధికమని పవన్ కళ్యాణ్ కు చంద్రబాబు సూచించినట్లు వార్తలు వచ్చాయి. అందుకే పవన్ కళ్యాణ్ సైతం వెనక్కి తగ్గారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ముద్రగడ పద్మనాభం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పవన్ కళ్యాణ్ ను ఓడించడంతోపాటు జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తానని శపథం చేశారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని కూడా సవాల్ చేశారు. అలా ఓడించకపోతే తన పేరును ముద్రగడ పద్మనాభ రెడ్డి గా మార్చుకుంటానని ప్రకటన చేశారు. అయితే ఆయన మాటలను గోదావరి జిల్లాల్లో కాపు సామాజిక వర్గం అస్సలు పట్టించుకోలేదు. అయితే పవన్ కళ్యాణ్ విషయంలో ముద్రగడ రెచ్చగొట్టిన వ్యాఖ్యలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కాపులను దూరం చేశాయని ఆ సామాజిక వర్గ నేతలు భావించారు. ఆ ఎన్నికల్లో దారుణ ఓటమి ఎదురైంది. కానీ ఇప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డి ముద్రగడ పద్మనాభంను ముందు పెట్టి రాజకీయం చేయడం ఏమిటి అనే ప్రశ్న వినిపిస్తోంది.వాస్తవానికి ముద్రగడ పద్మనాభం 1989 లోనే చివరిసారిగా ఎమ్మెల్యేగా అయ్యారు. 1995లో ప్రత్తిపాడునియోజకవర్గంలో ఆయన ఓడిపోవడంతో తిరిగి ఆ నియోజకవర్గ వైపు చూడనని తేల్చి చెప్పారు. 2009లో పిఠాపురం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2014లో ఇండిపెండెంట్గా పోటీ చేసి ఓటమి చవి చూసారు. తరచూ అభిప్రాయాలు మార్చుకోవడం, అన్ని పార్టీల నాయకత్వాలతో విభేదాలు ఏర్పడడం వంటివి ముద్రగడ పద్మనాభం కు మైనస్ గా మారాయి. ఆయన ద్వారా కాపులను ఆకర్షించాలన్న



ప్రయత్నం సరి కాదన్నది వైసీపీ నేతల వాదన. తాజాగా అంబటి రాంబాబు ఎపిసోడ్లో ప్రభుత్వానికి ముద్రగడ పద్మనాభం లేఖ రాశారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన హై కమాండ్ ఆదేశాలు లేనిదే లేఖ రాయరు. అటువంటిది వంగవీటి మోహన్ రంగా, ముద్రగడ పద్మనాభం, అంబటి రాంబాబు తదితరులను టిడిపి వేధించిందని లేఖ రాశారు ఘాటుగా. అయితే దీని ద్వారా లాభం కంటే నష్టమే అధికమని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కాపులు మరింత దూరం జరుగుతారు అన్నది వారి భయం.

**తగ్గేదెలా అంటున్న అంబటి**

మాజీ మంత్రి అంబటి రాంబాబు పశ్చాత్తాప పడ్డారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అయితే అంబటి రాంబాబును అభినందించాల్సింది పోయి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఏదో ఆవేశంతో అన్న మాటలను ఆయన వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పారని.. అటువంటి వ్యక్తిని దండించడానికి మీకు చేతులు ఎలా వచ్చాయి అంటూ మాట్లాడారు. అంబటి జైలుకు వెళ్లిన తర్వాత ఆయన కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ కూడా.. రాజకీయ అనుభవం ఉన్న నేను ఎవరో రచ్చగొడితే.. హుందాగా ప్రవర్తించాల్సిన నేను ఆవేశంతో నోరు జారాను. ముఖ్యమంత్రిని ఉద్దేశించి అలా మాట్లాడడం తప్పి అని అన్నారని చెప్పుకొచ్చారు.. దీంతో అంబటి రాంబాబు లో బ్రహ్మాండమైన మార్పు వచ్చిందని.. ఆయన పశ్చాత్తాప పడుతున్నారని అంతా భావించారు. కానీ నిన్న మళ్ళీ రిమాండ్ కు తరలించే క్రమంలో అంబటి రాంబాబు హావభావాలు చూస్తే ఒక నిర్ణయానికి రావచ్చు. ఆయన పశ్చాత్తాప పడే రకం కాదని కూడా తేలిపోయింది.అంబటి రాంబాబు అయినా.. ఇంకొకరు అయినా వైసీపీలో ఒక స్క్రిప్ట్ ప్రకారమే మాట్లాడతారు. తాడేపల్లి నుంచి వచ్చిన ఆదేశాలను అనుసరించి కామెంట్స్ చేస్తారు. అక్కడ ప్రాయశ్చిత్తం, పశ్చాత్తాపం వ్యక్తం చేసే వారికి చోటు ఉండదు. అలా ఆశించలేము కూడా. అటువంటిది అంబటి రాంబాబు పశ్చాత్తాప పడ్డారు అంటే ఏమనుకోవాలి. నిన్ననే గుంటూరు సివిల్ జడ్జ్ కోర్టుకి వ్యానులో తీసుకు వచ్చినప్పుడు అక్కడ తనకోసం ఎదురుచూస్తున్న అనుచరులు, మీడియా ప్రతినిధులను చూసి గడ్డం కింద నుంచి చెయ్యి తిప్పుతూ.. పుష్ప సినిమాలో అల్లు అర్జున్ మాదిరిగా తగ్గేదేలే అని సైగ చేశారు. అది చూసి ఆయన అనుచరులు కూడా ఉత్సాహంగా రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. పార్టీ డిఎన్ఏ లోనే అది నిండిపోయింది. అటువంటప్పుడు అంబటి రాంబాబు పశ్చాత్తాప పడతారని.. పడ్డారని అనుకుంటే అంతకంటే పొరపాటు ఉండదు అని అర్థమైంది. అరెస్టుకు ముందే అంబటి రాంబాబు చాలా రకాల వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు పై కామెంట్స్ చేసే క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నన్ను అరెస్టు చేసుకుంటారా చేసుకోండి. ఇక్కడే ఉన్నా. అరెస్టు చేస్తే బెయిల్ కూడా అడగను. ఎంత కాలమైనా జైల్లో ఉంటానని కూడా చెప్పేశారు. కానీ ఇప్పుడు ఆయన అనుకున్న మాదిరిగానే జైలు మీద జైలుకు తిరుగుతూనే ఉన్నారు. బెయిల్ కోసం ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆయన ముఖంలో పశ్చాత్తాపం కాదు కదా.. విపరీతమైన కోపం కనిపిస్తోంది.

# అన్నామలై... ఏపీ నుంచి రాజ్యసభకు...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపైనే ఉంది. జూన్ నెలలో ఖాళీ కానున్న నాలుగు స్థానాల కోసం మే నెలలో నోటిఫికేషన్ రానుంది. అధికార కూటమిలో అప్పుడే సమీకరణాలు వేడెక్కాయి. ముఖ్యంగా కూటమిలోని మూడు పార్టీలు ఈ స్థానాలను ఎలా పంచుకుంటాయి? అభ్యర్థులు ఎవరు? అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.వచ్చే జూన్ 21తో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు సభ్యుల పదవీకాలం ముగియనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాబలాల దృష్ట్యా, ఈ నాలుగు స్థానాలూ అధికార కూటమికే దక్కడం ఖాయం. ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం టీడీపీ 2 స్థానాలు, బీజేపీ ఒకటి, జనసేన ఒక స్థానాన్ని పంచుకునే అవకాశం ఉంది.జనసేన పార్టీకి కేటాయించే ఒక స్థానం కోసం పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి పవన్ కళ్యాణ్‌కు సన్నిహితంగా ఉండటం, ఆర్థికంగా అండగా నిలవడమే ఆయనకు సానుకూల అంశాలని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో ఇతర నేతలు కూడా ఉన్నప్పటికీ, సామాజిక, వ్యక్తిగత సమీకరణాల దృష్ట్యా పవన్ ఆయనవైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీకి దక్కే రెండు స్థానాల్లో ఒకదానికి సానా సతీష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోసారి ఆయనకు అవకాశం ఇవ్వాలని చంద్రబాబు యోచిస్తున్నట్లు టాక్. ఇక రెండో స్థానం కోసం



టీడీపీలో భారీ పోటీ నెలకొంది. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న సీనియర్లు, ఇటీవలే పార్టీలో చేరిన కీలక నేతలు ఈ సీటును ఆశిస్తున్నారు. అధిష్టానం మాత్రం సామాజిక సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థిని ఎంపిక చేసే ఆలోచనలో ఉంది.అయితే బీజేపీ నుంచి ఎవరు ఎంపికవుతారనేది ఇప్పుడు ఆసక్తి రేపుతోంది. ఎవరి అంచనాలకు అందని విధంగా, అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ ఓ కొత్త పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనే కె.అన్నామలై. తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడైన అన్నామలైని ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు పంపే వ్యూహంలో కేంద్ర బీజేపీ పెద్దలు ఉన్నట్లు సమాచారం. దీని వెనుక బలమైన రాజకీయ కారణాలు ఉన్నాయని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేడి కొనసాగుతోంది. అక్కడ పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించినందుకు అన్నామలై కొంత అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనను జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశపెట్టడం ద్వారా ఆ అసంతృప్తిని చల్లార్చవచ్చని హైకమాండ్ భావిస్తోంది. మాజీ ఐపీఎస్ అధికారిగా, ముక్కుసూటిగా మాట్లాడే నేతగా అన్నామలైకు దక్షిణాది యువతలో మంచి క్రేజ్ ఉంది. ఆయన రాజ్యసభలో ఉంటే దక్షిణాది సమస్యలపై గళం విప్పే అవకాశం ఉంటుంది. టీడీపీ యువనేత నారా లోకేశ్ కు, అన్నామలైకు మధ్య మంచి స్నేహం ఉంది. గతంలో అన్నామలై ఎన్నికల ప్రచారానికి కూడా లోకేశ్ వెళ్లారు. ఈ నేపథ్యంలో అన్నామలై అభ్యర్థిత్వానికి టీడీపీ నుంచి కూడా ఎటువంటి అభ్యంతరం ఉండే అవకాశం లేదు.మరోవైపు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు విజయసాయి రెడ్డి. అయితే ఇటీవల మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ప్రకటించిన విజయసాయి రెడ్డి పేరు కూడా తెరపైకి వచ్చింది. ఆయన రాజ్యసభకు నామినేట్ అవుతారని కొందరు భావిస్తున్నప్పటికీ, అది బీజేపీ కోటాలో జరుగుతుందా లేదా అన్నది సస్పెన్స్. ఆయన ఇటీవల హిందూ ధర్మం, జాతీయ అంశాలపై చేస్తున్న వ్యాఖ్యలు బీజేపీకి అనుకూలంగా ఉండటం గమనార్హం.ఏది ఏమైనా, జూన్ రాజ్యసభ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త మలుపులు తిప్పబోతున్నాయి. అన్నామలై వంటి జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న నేత ఏపీ నుంచి వెళ్తారా? లేదా స్థానిక సమీకరణాలకే పార్టీలు మొగ్గు చూపుతాయా? అన్నది మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

## పేదరిక నిర్మూలన అమలుకు రూ. 1,876.23 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది, సెర్ప్ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది జీతభత్యాలు, గ్రామ సంఘాల సహాయకులకు గౌరవ వేతనాలు, అలాగే సెర్ప్ మరియు డి.ఆర్.డి.ఎ కార్యాలయాల నిర్వహణ కోసం మొత్తంగా రూ. 464.99 కోట్లు కేటాయించారని తెలిపారు. అదేవిధంగా దీనదయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద రూ. 818 కోట్లు, స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రైజ్ ప్రోగ్రామ్ కింద రూ. 72 కోట్లు, మహిళా కిసాన్ శశక్తీకరణ కార్యక్రమం కింద రూ. 30 కోట్ల, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ కోసం రూ. 15 కోట్లు కేటాయించారని తెలిపారు. దీనదయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద రాష్ట్రానికి లభించే వాస్తవ కేటాయింపుల ఆధారంగా అదనంగా రూ. 1,200 కోట్లు వరకు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించినట్లు మంత్రి తెలిపారు. దీంతో 2026-27 సంవత్సరంలో మొత్తం రూ. 3,000 కోట్ల వ్యయంతో స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధుల మెరుగుదల, ఆదాయ వృద్ధి, స్థిరమైన ఉపాధి అవకాశాల సృష్టిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ఒక కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త మహత్తర లక్ష్య సాధనలో భాగంగా సుమారు 5 లక్షల మహిళలను ఔత్సాహికులుగా తీర్చిదిద్దడం, అలాగే రైతు ఉత్పత్తి సంస్థలును బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలని ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతున్నదని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా అధిక బడ్జెట్ కేటాయించడమే కాకుండా, దీనదయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ ద్వారా లభించే నిధుల ఆధారంగా మొత్తం వ్యయాన్ని రూ. 3,000 కోట్లవరకు విస్తరించేందుకు దృఢ నిశ్చయంతో ముందుకు వస్తున్న ముఖ్యమంత్రికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

స్వయం సహాయక సంఘాల మహిళల సమగ్ర సాధికారత, స్థిరమైన జీవనోపాధుల విస్తరణ, మరియు గ్రామీణ ఆర్థికాభివృద్ధి లక్ష్యాల సాధనలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## జనసేనకు భారీ విరాళం

-మొదటిపేజీ తరువాయి

సమయం, ఆర్థికం, సాంకేతికం, సేవా, మేధో సహకారాలు అందించే వారిని "ప్రదాత"గా ఇకపై పిలుస్తామని పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన పార్టీ ప్రారంభంలో 150 మందితో మొదలైందని, 2021లో మొదటి విడత సభ్యత్వంలో 90 వేలు నమోదు అయ్యాయని పవన్ తెలిపారు. గత ఎన్నికల ముందు ఆ సంఖ్య 6 లక్షలకు చేరిందని... ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. చిన్న వ్యాపారులు, కూలీలు, చదువుకున్నవారు అందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములయ్యారని, పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడిచేవారే ముఖ్యమని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ అధ్యక్షుల రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేసినవారి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

## త్రిముఖ వ్యూహంతో ఏపీ రైజింగ్



-మొదటిపేజీ తరువాయి

తీర్చిదిద్దానుంది. ఈ సంకల్పంతోనే బడ్జెట్‌లో వాటికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది. రాష్ట్రానికి కీలక గ్రోత్ ఇంజిన్లుగా: ఇప్పటికే ఆర్థికాభివృద్ధి ప్రణాళిక సిద్ధమైంది. తాజా బడ్జెట్‌లో విశాఖ ఎకనమిక్ రీజియన్‌కు రూ.500 కోట్లు కేటాయించింది. విశాఖ మెట్రో ట్రైన్‌తో సహా వీఈఆర్‌కు రూ.28 వేల కోట్లతో కేంద్రానకి ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల తెలిపారు. అమరావతి, తిరుపతి, విశాఖ కేంద్రాలుగా మూడు ఆర్థిక అభివృద్ధి రీజియన్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది. ఇవి రాష్ట్రానికి కీలక గ్రోత్ ఇంజిన్లుగానూ భావిస్తోంది. నీతి ఆయోగ్‌తో కలసి వీఈఆర్ ఆర్థికాభివృద్ధి ప్రణాళికను రూపొందించింది. రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబరులో విడుదల చేసింది. అమరావతి, తిరుపతి, రీజియన్‌లకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించనుంది. త్వరలో నీతి ఆయోగ్, ఇతర సంస్థల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపకల్పన చేయనున్నాయి. ఇంకా ప్రణాళికలు సిద్ధం కాలేదు. అయినా ఈ 2 ప్రాంతాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. ఈ హబ్ ఏర్పాటుకు తాజాగా బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లు ప్రకటించింది. అదే విధంగా అమరావతి రీజియన్లో రాజధాని నిర్మాణ పనులు రూ.57 వేల 868 కోట్ల వ్యయంతో చేపడుతోంది.

7 గ్రోత్ డ్రైవర్‌లను గుర్తించిన ప్రభుత్వం: విశాఖ ఆర్థిక రీజియన్‌లోకి శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖ, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి, పోలవరం, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలు రానున్నాయి. వీఈఆర్‌ను 2032 నాటికి 125-135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దనున్నారు. 60 నుంచి 70 బిలియన్ డాలర్ల జీవీఏ, 20 నుంచి 24 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా 7 గ్రోత్ డ్రైవర్లను ప్రభుత్వం గుర్తించింది. పోర్టు ఆధారిత మాన్యుఫ్యాక్చరింగ్ హబ్, ఇన్నోవేషన్ హబ్, ఐటీ, డేటా సెంటర్, ఏఐ, వ్యవసాయం, పర్యాటకం వంటి 7 డ్రైవర్లను ఎంపిక చేసింది. మొత్తం 41 కీలక ప్రాజెక్టులు, పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నారు. వాటికి అవసరమైన నిధులను కేంద్ర, ప్రైవేట్ సంస్థల నుంచి సమకూర్చుకుంటామని ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో ప్రసంగంలో చెప్పారు. ముఖ్యమంత్రి ఛైర్‌పర్సన్‌గా వీఈఆర్ స్టీరింగ్ కమిటీ ఏర్పాటైంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌తో పాటు ఆర్థిక, వ్యవసాయ, హోం, పరిశ్రమల, పురపాలక శాఖల మంత్రులను సభ్యులుగా నియమించారు. ఈ కమిటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. నీతి ఆయోగ్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలు: అమరావతి ఎకనమిక్ రీజియన్ పరిధిలోకి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలు రానున్నాయి. దీని ప్రణాళికను నీతి ఆయోగ్‌తో కలిసి సింగపూర్ సంస్థలు రూపొందించనున్నాయి. రాజధాని అమరావతిలో ప్రభుత్వం క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలు అన్నింటినీ ప్రోత్సహిస్తోంది. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ వంటి ప్రాజెక్టులతో పాటు ప్రముఖ విద్యా సంస్థలు ఇక్కడికే రావడం గమనార్హం. ఈ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, టెక్స్‌టైల్, సిమెంట్ క్లస్టర్లు, నాలెడ్జ్ హబ్, ఫైనాన్స్ హబ్‌లకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వనుంది. ఏవియేషన్, కమర్షియల్ హబ్‌లు కూడా రానున్నాయి. ఆక్వాకల్చర్ హబ్‌గా పశ్చిమగోదావరి జిల్లాను తీర్చిదిద్దబోతోంది. రాయలసీమ ఎకనమిక్ రీజియన్ ప్రణాళికను నీతి ఆయోగ్ రూపొందించనుంది. దీని పరిధిలోకి కర్నూలు, నంద్యాల, అన్నమయ్య, వైఎస్సార్ కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి. చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు రానున్నాయి. రాయలసీమలో ఇప్పటికే పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాజెక్టులను, ఉద్యాన రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఆటో మొబైల్, ఏవియేషన్, ఎలక్ట్రానిక్స్, సెల్‌ఫోన్‌ల తయారీ పరిశ్రమలు వంటివి ఆ ప్రాంతంలో పెద్దఎత్తున వస్తున్నాయి. అదే విధంగా సీమలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తోంది.


# సంక్షేమ అభివృద్ధికి సమతుల్యత లోపించిన బడ్జెట్.


వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు గిరి



**హోళగుంద, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి న్యూస్)** -కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో సంక్షేమ అభివృద్ధికి సమతుల్యత లోపించిందని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు గిరి విమర్శించారు.ఆదివారం పాత్రికేయులతో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు యస్.కె.గిరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సూపర్ సిక్స్ హామీల అమలుకు కదలిక లేకపోయిందని ఎద్దేవ చేశారు. బడ్జెట్ లో ఎన్నికల హామీల అమలు ప్రస్తావన లేదని,నిరుద్యోగ భృతి,ఆడబిడ్డనిధి, 50 సంవత్సరాలకే పెన్షన్ తదితర పథకాల అమలును కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక సంవత్సరంలో లక్షల కోట్లు అప్పు చేస్తుంది కానీ మిగిలిన పథకాలలో కోతలు విధిస్తున్నారని విమర్శించారు.

# మహా శివరాత్రి సందర్భంగా దేవరగట్టులో ప్రత్యేక పూజలు





**హోళగుంద, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి న్యూస్** - మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరగట్టు భక్తులతో కిటకిటలాడింది.శ్రీ మళమా ల్లేశ్వర స్వామి వారికి అభిషేకం, బిల్వ అర్చన,బండారు అర్చన, అమ్మ వారికి కుంకుమ అర్చన, ఆకు పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు మల్లయ్య స్వామి,మహేష్ స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్ని ఆలయాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ముఖ్యమంత్రి తో సమావేశమైన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ఫిబ్రవరి 15 డాక్టర్ (ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఉండవల్లిలోని ఆయన నివాసం నందు కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితమ్మ ,జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి,కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి,పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి,రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు తో కలిసి సమావేశమైన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి యునాని మెడికల్ కళాశాల 70 కోట్ల రూపాయలతో మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జరుగుతున్న తాజా రాజకీయాలను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను వరదరాజుల రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రోడ్ల విస్తరణ,అండర్ డ్రైనేజ్ కాలువల ఆధునీకరణ,రైతుల వ్యవసాయ ఉత్పత్తుల కొరకు ప్రతి గ్రామానికి లింక్ రోడ్లు, నిర్మాణంలో ఉన్న నూతన కూరగాయల మార్కెట్ కొరకు నిధుల మంజూరు,నూతన ఆర్టీసీ బస్టాండుకు కావలసిన నిధులు మంజూరు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం,నిర్మాణంలో ఉన్న యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల అదనపు భవనాలకు నిధుల మంజూరు,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనాలకు నిధుల మంజూరు,నియోజక వర్గానికి స్పోర్ట్స్ కాంప్లెక్స్,నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించి,లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిసహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కి హామీ ఇవ్వడం జరిగింది.

# ఉరవకొండ నియోజకవర్గం ప్రజానీకానికి వైసీపీ కుటుంబసభ్యులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



**రాయలసీమ ప్రజాజ్యోతి బ్యూరో శ్రీనివాస్ నాయుడు ఫిబ్రవరి 15:**-అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం ప్రజానీకానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ఉరవకొండ నియోజకవర్గం ప్రజలకు ఆ శివుని ఆశీస్సులు కలిగి ఉండాలని ఉరవకొండ నియోజకవర్గం ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్,రాష్ట్ర పి ఎ సి మెంబర్ తెలిపారు.

# పోడూరు మండలం లో వైభవంగా జరిగిన మహా శివరాత్రి వేడుకలు.

శివాలయాల వద్ద స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తులు.

**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం ఫిబ్రవరి 15.** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పోడూరు మండలం లోని వివిధ గ్రామాలలోని శివాలయాలు ఆదివారం తెల్లవారుజాము నుండి భక్తులతో పోటెత్తాయి. పోడూరు కపటం వేదంగి పాలెం జిన్నూరు పెనుమదం గుమ్మలూరు పండితవిల్లూరు రావిపాడు మట్లపర్రు గ్రామాలలోని శివాలయంల వద్ద జరిగిన అభిషేకాలు పూజా కార్యక్రమాలలో భక్తులు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిన్నూరులో అన్నపూర్ణేశ్వరి ఆలయం వద్ద వేదంగిలో శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద వేదంగిపాలెం అన్నపూర్ణ ఆలయాలవద్ద స్థానిక దాతల ఆర్థిక సహాయం తో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ఆయా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రముఖులు దాతలు యువత ఏర్పాట్లను పర్యవేక్షించి శివరాత్రి వేడుకల విజయవంతానికి సహకరించారు.

# శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఛండీ హోమం





**కోవెలకుంట్ల (బనగానపల్లె )(ప్రజా జ్యోతి ఫిబ్రవరి )(యస్.భాస్కర్ రిపోర్టర్ ):** బనగానపల్లె నియోజకవర్గం లోనియగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి క్షేత్ర సమీపంలోని యాగంటి బసవన్న గోశాల నిర్వాహకులు బుర్ర వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చండీ హోమం కార్యక్రమానికి హాజరు అయి శ్రీ కృష్ణ పరమాత్ముని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు మరియు బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గారు వారి సతీమణి కాటసాని జయమ్మ గారు, కాటసాని తిరుపాల్ రెడ్డి గారు సతీమణి కాటసాని పరమేశ్వరమ్మ గార్ల దంపతులు,మరియు వైఎస్ఆర్సిపి నాయకులు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి గారు, కాటసాని వెంకట గణేష్ రెడ్డి గారు యగంటి లో ఆదివారంభక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి దంపతులు, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారుఅనంతరం వారు గోశాలను సందర్శించి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గారు సతీమణి కాటసాని జయమ్మ గారు అందులోభాగంగా ఈ కార్యక్రమంలోపాల్గొన్న వారు పాతపాడు వెంకటేశ్వర్ రెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి, మీరాపురం మల్లేష్ రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, పసుపల జనార్దన్ రెడ్డి, పసుపల ప్రసాద్ స్వామి, అన్నవరం సాయిరెడ్డి, కైప ప్రతాప్ రెడ్డి, ఇల్లూరు కొత్తపేట సుబ్బారెడ్డి,పాల్గొన్నారు

# సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ మాధవరం గ్రామ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ

అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్



**రాయచోటి ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :** మాధవరం గ్రామం సిపిఐ( ఎంఎల్ )లిబరేషన్ గ్రామ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ తెలిపారు ఆదివారం మాధవరం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి మండలం మాధవరం గ్రామం లో సుమారు 33 పల్లెల్లో ఉన్నాయని తెలిపారు అయితే గ్రామ సమస్యలు ప్రతి పల్లెలో తగిన సమస్య డ్రైనేజీ రోడ్లు వీధి దీపాలు తదితర సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయన తెలిపారు గ్రామ సమస్యలు గుర్తించి వాటిపై పోరాటం చేయడానికి మౌలిక సదుపాయాలు కల్పించడానికి కావాల్సిన కార్యాచరణ రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన గ్రామములో ప్రతి పల్లెలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని గుర్తించి వాటిపైన పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అనంతరం మాధవరం గ్రామ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మాధవరం గ్రామం సిపిఐ( ఎంఎల్ )లిబరేషన్ కార్యదర్శిగా ఇర్ర మల్లికార్జున నాయుడు కమిటీ నెంబర్లుగా పెద్దన్న లీలావతి చలపతి తో పాటు మొత్తం తొమ్మిది మందితో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యురాలు వెంకట చలపతి పెద్ది నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించాలి

పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్



**హోళగుంద, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి న్యూస్)** -మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు సకాలంలో తమ ఇల్లు,కొళాయి,దుకాణాలు తదితర పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మేజర్ పం చాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిల్ కలెక్టర్లు ఇంటింటికి వెళ్లి పన్నులు వసూలు చేసే వారిని, ప్రభు త్వం నూతనంగా తీసుకొచ్చిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్లైన్ నందు ప్రజలు పన్నులు చెల్లించాలని తెలిపారు. స్మార్ట్ ఫోన్ లేనివారు పంచాయతీ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించి తమ ప న్నులు చెల్లించి, స్వర్ణ పంచాయతీ పోర్టల్ ఆన్లైన్ రసీదును పొందాలని సూచించారు. అదేవి ధం గా ప్రజలు తమ వివిధ పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది వెంకటేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా శైవ క్షేత్రానికి భక్తులను తరలిస్తున్న బోటు సీజ్



**తాళ్లపూడి, ఫిబ్రవరి 15,ప్రజాజ్యోతి న్యూస్ :** కొవ్వూరు నుండి పట్టిసీమ శైవ క్షేత్రానికి ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా ఎటువంటి భద్రతా చర్యలు లేకుండా గోదావరి నది మార్గాన 15 మంది భక్తులను తరలిస్తున్న బోటును నదిలో పెట్రోలింగ్ చేస్తున్న తాళ్లపూడి పోలీసులు సీజ్ చేసి బోటు నిర్వాహకుడుపై కేసు నమోదు చేశారు. బోటులో ఉన్న కొవ్వూరుకు చెందిన భక్తులను బోటు నుంచి దించి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని ఆటో ద్వారా పట్టిసీమ శైవ క్షేత్రానికి పంపించారు. ఎస్సై టి రామకృష్ణ మాట్లాడుతూ అనుమతులు లేని బోట్లలో ప్రయాణం శ్రేయస్కరం ప్రయాణికులను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

# శ్రీ త్రిముఖ దుర్గా భర్గులేశ్వర స్వామివారిని దర్శించుకున్న దారపనేని





**కనిగిరి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మార్కాపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పర్యాటక, మరియు పుణ్యక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం శ్రీ త్రిముఖ దుర్గా భర్గులేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దారపనేని కనిగిరి నియోజకవర్గం, ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురవాలని రైతులు సకాలంలో పంటలు పండించాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు అమరావతి అభివృద్ధిని శరవేగంగా కొనసాగిస్తున్నారని, 2026-27 బడ్జెట్లో విద్య, వైద్య, ప్రాజెక్టులు, వ్యవసాయ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వారికి తగినంత మనోధైర్యాన్ని కల్పించాలని స్వామివారికి ప్రార్థించారు. భవిష్యత్తు నాయకులు నారా లోకేష్ బాబు విద్యారంగంలో తెస్తున్న విప్లవాత్మకమైన విధానాలతో మేధావులు సైతం హర్షం ప్రకటిస్తున్నారని దారపనేని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చిన గత 77 సంవత్సరాల లో ఇటువంటి బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రావటం హర్షించదగ్గ పరిణామం అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు , కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి దారపనేని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు దారపనేని చంద్రశేఖర్ కు స్వామివారి పట్టు వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వాహణ అధికారి వంశీకృష్ణారెడ్డి, భైరవకోన దేవస్థానం చైర్మన్ ముప్పాళ్ళ శ్యామ సుందర్ రాజు, ముప్పాళ్ళ సుందర్ రాజు, ముప్పాళ్ళ చంద్రశేఖర్ రాజు, నరసరాజు, శ్రీనివాసరాజు, గుంటి మదుగు వెంకట రామరాజు, ముప్పాళ్ళ శ్రీనివాసరాజు (ఎం ఆర్) దేవస్థానం ప్రధాన అర్చకులు, దారపనేని మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా గ్రామాల్లో పల్లెనిద్ర ఎస్సై టి రామకృష్ణ



**తాళ్లపూడి, ఫిబ్రవరి15, ప్రజా జ్యోతి న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు కొవ్వూరు డి.ఎస్.పి డి దేవకుమార్ రూరల్ సీఐ కే విజయబాబు పర్యవేక్షణ లో తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఎస్సై టి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై టి రామకృష్ణ గ్రామస్తులతో మమేకమై నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్న చిన్న విషయాలకు ఆవేశాలకు గురై ఆవేశంలో ఎదుటి వ్యక్తికి హాని కలిగించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు .ఎటువంటి సమస్య ఉన్న గ్రామంలో ఉన్న పెద్దలతో చర్చించాలన్నారు లేదా స్టేషన్ ను సంప్రదిస్తే సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను నియంత్రించగలమన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# పేద కుటుంబాలకు భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్







**అత్యవసర వైద్యసేవలకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి**

**ఆత్మకూరులో ఇప్పటివరకు 660మందికి రూ.6.40 కోట్లు మంజూరు**

**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**ఆత్మకూరు, ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి:** పేదల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గంలోని శైవ క్షేత్రాల సందర్శనలో భాగంగా 20 కుటుంబాలకు రూ.23.35 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో మన రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు పొందిన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం రిలీఫ్ఫండ్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి లక్షలాదిరూపాయలు ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 640మందికి రూ.6 కోట్ల 40 లక్షలు మంజూరు చేసి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. పేదల సంక్షేమం తో పాటు ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు. స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పాత నోట్లు,కాయిన్స్ కంపెనీ పేరుతో భారీ సైబర్ మోసం

## సైబర్ వలలో చిక్కుకున్న బాధితుడు

## బాధితుడు వద్ద రూ.1,60000 కాజేసిన సైబర్ నేరగాళ్లు




**హోళగుంద, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి న్యూస్** –రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా పాత నోట్లు, కాయిన్స్ తీసుకుంటామని సైబర్ నేరగాళ్లు మోసానికి పాల్పడ్డారు.బాధితుడు వద్ద నుండి ఏకంగా రూ.1,60000 రూపాయలు కాజేసిన సంఘటన హోళగుంద మండల కేంద్రంలో చోటు చేసుకుంది.బాధితుడు చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు 4 రోజుల క్రితం వాట్సాప్ గ్రూపులో వచ్చిన గుర్తుతెలియని ఏపీకే యాప్ ను టచ్ చేయగా డౌన్లోడ్ అయినట్లు మొబైల్ ఫోన్లో చూపించింది. వెంటనే 7340566937 నెంబర్ తో బాధితుడికి కాల్ వచ్చింది. స్పందించిన బాధితుడు వివరాలు అడగగా మీ దగ్గరున్న పాత నోట్లు,కాయిన్స్ ఇస్తే రూ.1,0000000/- కోటి రూపాయలు అందిస్తామని,అయితే ముందుగా రూ.750 రూపాయలు ఫోన్ పే ద్వారా పంపాలని అన్నారు. నిజమే అని నమ్మిన బాధితుడు రూ.750 రూపాయలు నేరస్థుడు తెలిపిన నెంబర్కు ఫోన్పే ద్వారా పంపించాడు.అదేరోజు మధ్యాహ్నం నేరస్థుడు మరల ఫోన్ చేసి కాయిన్స్ రీడీమ్ కావాలంటే మరో రూ.1250 పంపాలన్నాడు. బాధితుడు ఫోన్పే ద్వారా పంపించాడు. ఇదే అదునుగా చేసుకొని సైబర్ నేరస్తులు మరుసటి రోజు రూ.16500/- బాధితుడి వద్ద ఫోన్పే ద్వారా తీసుకున్నారు. అదే రోజు రాత్రి మరల బాధితుడికి ఫోన్ చేసి రూ.42000 రూపాయలు ఫోన్ పే చేయించుకున్నారు.తిరిగి మరుసటి రోజు సైబర్ నేరగాడు బాధితుడికి ఫోన్ చేసి మీరు కోటి రూపాయలు పొందడానికి మరో రూ.60000/- రూపాయలు కట్టాలని సూచించాడు.నమ్మిన బాధితుడు ఫోన్ పే ద్వారా పైన తెలిపిన నెంబర్ కు ఫోన్ పే ద్వారా రూ.60000 పంపించాడు. సైబర్ నేరగాళ్లు బాధితుడి వాట్సాప్ కు రేవ్ ఇండియా లిమిటెడ్ పేరుతో టాక్స్ ఇన్ వాయిస్ రసీదును పంపించారు.దీంతో బాధితుడు నిజమే అని భావించాడు.శనివారం సైబర్ నేరగాళ్లు బాధితుడికి కాల్ చేసి మరో రూ.30000/- కడితే మీరు కోటి రూపాయలు పొందవచ్చుని చెప్పడంతో బాధితుడు ఫోన్ పే ద్వారా పంపించాడు.ఇలా మొత్తం రూ.1,61,250 రూపాయలు బాధితుడు వద్ద కాజేశాడు.ఆదివారం బాధితుడు తన స్నేహితులతో ఈ విషయాన్ని చర్చించగా స్నేహితులు సైబర్ మోసం అని గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.పోలీసులు విచారణ చేపట్టారు. ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ మోసాలపై పోలీసు యంత్రాంగం ప్రజలకు అవగాహన కలిగించిన అమాయక ప్రజలు మాత్రం ఏదో ఒక రూపంలో సైబర్ వలలో చిక్కుకుని మోసపోతూనే ఉన్నారు.ఇలాంటి సైబర్ మోసాల వల్ల అమాయక ప్రజల డబ్బులకు రక్షణ లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 2026 2027 వార్షిక బడ్జెట్ మైనార్టీలఅభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట సీఎం చంద్రబాబు.

## మైనార్టీ మంత్రి ఎన్ఎండి ఫారుక్ కు రాష్ట్ర మైనార్టీల కృతజ్ఞతలు

## రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా చంద్రబాబు నాయుడు గారు నడిపిస్తున్నారు

## గాజుల ఖాదర్ బాషాతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి



**రాయచోటి ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి** : ఆంధ్రప్రదేశ్ 2026. 2027 వ సంవత్సరానికి ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి 6090కోట్ల రూపాయలు కేటాయించడంపై రాష్ట్ర మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు..ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో ఆలోచిస్తున్నదని దానికి నిదర్శనం శనివారం అమరావతిలో విడుదల చేసిన బడ్జెట్లో అధిక ప్రాధాన్యత మైనార్టీలకు కల్పించడం దీనికి నిదర్శనం అన్నారు హజ్ యాత్రికులకు విజయవాడ ఎంబర్ కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లే వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం మరియు ఇతరత్రా హజ్ యాత్ర నిర్వహణ ఖర్చులకోసం హజ్ కమిటీకి 6.97 కోట్లు మరియు మైనారిటీలకు వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ కల్పించుటకు సీఈడీ ఏం కు 3.97 కోట్లు ఉర్దూ అకాడమీకి రూ 7.83 కోట్లు ఉర్దూ ఘర్ మరియు షాది ఖానా ల నిర్మాణానికి రూ 2.85 కోట్లు ఇమామ్ మరియు మౌజనుల గౌరవ వేతనాలు చెల్లించుటకు రూ 90 కోట్ల కేటాయించడం జరిగిందని గాజుల ఖాదర్బాషా తెలిపారు. మైనార్టీ సబ్ ప్లాన్ అమలు కింద రూ 313 3కోట్లు మైనారిటీ సంక్షేమం కోసం రూ 2957 కోట్లు మొత్తం కలిపి రూ 6090 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపడమే అని గాజుల ఖాదర్ బాషాతెలిపారు మైనార్టీల తలరాతలు మార్చేలా బడ్జెట్లో మైనార్టీల సంక్షేమం అభివృద్ధికి పెద్ద పీటవేశారని తెలిపారు జగన్ అరాచకాలతో విధ్వంసమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గారు పునర్ నిర్మిస్తున్నారని చెప్పారు గత ప్రభుత్వంలోగాడి తప్పిన వ్యవస్థలన్నీ కూడా చంద్రబాబు నాయుడు గారు చక్కబెడుతున్నారని చెప్పారు బడ్జెట్లో విద్య ఆరోగ్యం పరిశ్రమలు మౌలిక వసతులు యువత మహిళా సాధికారత సాంకేతిక కుకూడా అధిక ప్రాధమిక ఇచ్చారని తెలిపారురాష్ట్ర సమగ్రాభివృద్ధికి పునాది వేసేల మొత్తం బడ్జెట్ ఉన్నదని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా చంద్రబాబు నాయుడు గారు నడిపిస్తున్నారని తెలిపారుఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏదవ వార్డు ఇన్చార్జ్ బాడీ బిల్డర్ ఫయాజ్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇలాహి వైస్ చైర్మన్ శ్రీనివాస నాయుడు హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా గ్రామాల్లో పల్లెనిద్ర ఎస్సై టి రామకృష్ణ





**తాళ్లపూడి, ఫిబ్రవరి15,ప్రజాజ్యోతి న్యూస్** : తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు కొవ్వూరు డి.ఎస్.పి డి దేవకుమార్ రూరల్ సిఐ కే విజయబాబు పర్యవేక్షణలో తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఎస్సై టి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై టి రామకృష్ణ గ్రామస్తులతో మమేకమై నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్న చిన్న విషయాలకు ఆవేశానికి గురై ఆవేశంలో ఎదుటి వ్యక్తికి హాని కలిగించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు .ఎటువంటి సమస్య ఉన్న గ్రామంలో ఉన్న పెద్దలతో చర్చించాలన్నారు లేదా స్టేషన్ ను సంప్రదిస్తే సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను నియంత్రించగలమన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆత్మకూరు శైవ క్షేత్రాల్లో మంత్రి ఆనం ప్రత్యేక పూజలు

## ప్రభుత్వ ఆదేశాల మేరకే ఆగమశాస్త్ర విధానంలో ఉత్సవాలు: దేవాదాయ శాఖ మంత్రి ఆనం..







**ఆత్మకూరు ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి**:రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గం లోని ప్రముఖ శైవ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగం లోని సంగమేశ్వర ఆలయం, ఆత్మకూరు శివాలయం, కాశీనాయన ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి ఆనం మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. ప్రసిద్ధ క్షేత్రాల అభివృద్ధిరాష్ట్రంలో జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, స్వయంభూ క్షేత్రాలతో కలిపి మొత్తం 42 ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రధాన శైవ క్షేత్రాలపై ప్రత్యేక దృష్టిపెట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రముఖ క్షేత్రాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు:శ్రీకాళహస్తి ఆలయంశ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయం ద్రాక్షారామ భీమేశ్వర ఆలయంమహానంది ఆలయంయాగంటి ఉమామహేశ్వర ఆలయం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆలయం జీవో జారీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయాల్లో పూజలు, కైంకర్యాలు, ఉత్సవాలు, ఊరేగింపులు అన్నీ ఆగమ పండితుల అనుమతులతోనే నిర్వహించాలనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే జీవో విడుదల చేసినట్లు పేర్కొన్నారు. దేవాలయాల పరిపాలనపై ప్రత్యేక చర్యలు మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు:భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా పూర్తిస్థాయి పరిపాలన వ్యవస్థ ఏర్పాటు.రాష్ట్రంలోని 1516 ఆలయాల్లో పాలకవర్గ కమిటీల నియామకం.సి.జి.ఎఫ్ నిధుల కింద 495 ఆలయాలకు రూ.626 కోట్లు మంజూరు.ధూపదీప నైవేద్య పథకం కింద 5821 ఆలయాలకు రూ.70 కోట్లు విడుదల.ప్రతి నెల 1న తేదీకి ఆలయ ఖాతాల్లో రూ.10,000 జమ.శ్రీవాణి పథకం ద్వారా నూతన ఆలయాల నిర్మాణం.679 భజన మందిరాలకు రూ.113 కోట్లు మంజూరు.పెన్నా పరివాహక ప్రాంతంలోని నాగేశ్వర స్వామి నూతన ఆలయ అభివృద్ధికి రూ.1.50 కోట్లు మంజూరు. భక్తుల రద్దీ పెరుగుతోంది గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వంలో దేవాలయాల్లో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముళ్ళ పొదలను తొలగించండి





**కోవెలకుంట్ల (ప్రజా జ్యోతి ఫిబ్రవరి =15 )(యస్.భాస్కర్ రిపోర్టర్ )** : కోవెలకుంట్ల మండలంలోని కంపమల గ్రామంలో ప్రాథమిక పాఠశాల నుండి క్రిష్టిపాడు = వీ డీ రోడ్డువర కు ముళ్లపొదలు అల్లుకోవడంతో ట్రాక్టర్లు ఆటోలు బైకులు వాహనశోధకులు ఇబ్బందిపడుతున్నామని వాపోతున్నారు సి సి రోడ్డు అవరణం లో ట్రాన్సు పారం కు కరెంటు తీగలుకు కొమ్మల తగిలి తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు కొమ్ములు కరెంటు తీగలకు తగులుతుండంతో ఏప్రమాదం జరుగుతుందోనని గ్రామప్రజలు భయాందోళన చెందుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి ముళ్లపొదలను తొలగించాలని గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు

## ఒమ్మంగి గ్రామంలో పర్యటించిన ముద్రగడగిరి బాబు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ :బి ఎస్ వి ప్రసాద్** ప్రత్తిపాడు మండలం : ఈరోజు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఒమ్మంగి గ్రామంలో స్వయంభు పంచాయితన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు గారు సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం భారీ స్థాయిలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించి ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు


ఈ సందర్భంగా గిరిబాబు శివుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగాలని ఆ మహా శివుని అనుగ్రహం ప్రజలపై ఉండాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



**కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్:బి ఎస్ వి ప్రసాద్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మురళీరాజుగారి నివాసం వద్ద ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఒ నరసాపురం పార్లమెంట పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు గారిని మహాశివరాత్రి సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి మర్యాదపూర్వకంగా కలిసిన ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ ప్రత్తిపాడు ఎంపీటీసీ సేంద్రిపు భాస్కర్ రావు ,గోనగాల అజయ్ ,పెద్దిపాలెం సర్పంచ్ దేవర రమేష్ ,ప్రత్తిపాడు 10వార్డ్ నెంబర్ తాళ్లపూడి బుజ్జి , వైఎస్ఆర్సిపి నాయకులు గంగాబాబు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శివరాత్రి పర్వదిన వేడుకలు

## ఘనంగా దేవమ్మ అవ్వ రథోత్సవం



**హోళగుంద, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి న్యూస్** – మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం హోళగుంద శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంతో పాటు, దక్షిణామూర్తి దేవాలయం, ఈశ్వర దేవాలయం, శ్రీరామ్ నగర్ క్యాంప్ నందు వెలిసిన ఈశ్వర దేవాలయం తో పాటు మండల పరిధిలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.అదేవిధంగా పెద్ద కొండలో వెలిసిన సిద్దప్పకు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అదేవిధంగా దేవమ్మ అవ్వ దేవాలయం నందు 4 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవమ్మ అవ్వ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవం శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయం వరకు నిర్వహించి పూజా కార్యక్రమాలు చేపట్టి యథాస్థలం దేవమ్మ అవ్వ దేవాలయం వరకు జయ జయ ధ్వనుల మధ్య రథోత్సవం లాగి భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

# ఏలేశ్వరంలో సామంతుల సూర్య కుమార్ ఆధ్వర్యంలో "పులిహోర" ప్రసాద వితరణ

## --ప్రారంభించి ప్రసాద వితరణ చేసిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** : కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలేరు నది తీరంలో పవిత్ర స్నానమాచరించి శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు 12వ వార్డు కౌన్సిలర్ సామంతుల హైమావతి సూర్యకుమార్ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు హాజరై పులిహోర ప్రసాద పంపిణీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసాద వితరణ చేశారు.పరమశివుడిని దర్శించుకోవడానికి వచ్చిన వేలాది మంది భక్తులకు ఆకలిని తీర్చడానికి సామంతుల సూర్య కుమార్ జిఖువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర రాంబాబు,పైల విజయ్ కుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

# మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కనిగిరి పట్టణంలోని కొండపై వెలసిన శ్రీ పార్వతి సమేత విజయ మార్థండేశ్వర స్వామి దేవాలయంలో కనక పట్టణంలోని వెలసిన శ్రీ శ్రీ శ్రీ సత్యానంద భారతి స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పరమ శివుడి లింగోద్భవానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ.. పరమభక్తికి నిదర్శనమని, మహా శివరాత్రి సందర్భంగా భక్తులు ఆచరించే ఉపవాసం, జాగరణ నిష్టా గరిష్టతను చాటుతా యన్నారు. మహా శివరాత్రి పర్వదినాన ఉపవాసం, జాగరణ చేసే భక్తులు. భక్తి శ్రద్ధలతో శివార్చన, పండగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించ్చారు. కనిగిరి పట్టణ ప్రజలందరిపై ఆ పరమశివుడి అనుగ్రహం ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాగిచర్ల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ దేవకీ సత్యావతి బొట్టు శ్రీనివాసులు ప్రతాప్ రెడ్డి విజేత కళాశాల అధినేత అరునోధర్ మాల్యాద్రి రెడ్డి ప్రసాద్ రెడ్డి నారాయణ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.


# యువకుల మరణం పై విచారణ జరుగుతుంది - మండల టిడిపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి



**ప్రజా జ్యోతి– ఫిబ్రవరి 15 :** మండల పరిధిలోని ముదుమాల, గుండాపురంలో జరిగిన దళితుల మరణం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న తరుణంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జరిగిన మరణాలపై చింతిస్తూ, బాధితులకు తెలుగుదేశం పార్టీ తరపున న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. జరిగిన మరణాలపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని దీనికి ఎమ్మెల్యే అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని, ఇప్పటికే పలుదపాలుగా మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తో మరియు సీఐ తో మాట్లాడారని ఆయన అన్నారు. ఈ జంట మరణాలపై బాధితులకు ఏ అనుమానాలున్నా పోలీసులకు తెలియజేయాలన్నారు. దీని వెనుక ఎంతటి వారు ఉన్నా నిష్పక్షపాతంగా కేసును విచారించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఇప్పటికే ఆదేశించారని ఆయన వివరించారు. దోషులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు ఇప్పటికే పలుదపాలుగా ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన వివరించారు.

# అన్నవరం దేవస్థానంలో వైభవంగా "కోటి తులసి"పూజ

### -హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ శ్రీ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం వారు కోటి తులసి పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజాకు ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ ఐ వి రోహిత్, ఈవో వేంద్ర త్రినాధరావు, దేవస్థాన అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా (ఈశ్వరుడు) శివ, నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్, శంఖవరం మండల టీడీపీ అధ్యక్షులు బద్ది రామారావు, అన్నవరం టీడీపీ నాయకులు వీర్ల సూరిబాబు, బొమ్మిడి సత్తిబాబు, రాజాల చిట్టిబాబు, యువ నాయకులు వెలుగుల నాని, సాదనాల లక్ష్మీ బాబు, కేళంగి జన, సత్య దీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# హిందీతో ప్రపంచ దేశాల్లో రాణింపు

### ప్రశాంతంగా ముగిసిన డి బి హెచ్ పి లోయర్, హయ్యర్ పరీక్షలు



**ఎటపాక, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** హిందీ భాషతో ప్రపంచ దేశాల్లో రాణించే అవకాశం ఉందని, విద్యార్థి దశ నుంచి హిందీ పై పట్టు సాధించాలని దక్షిణ భారత హిందీ ప్రచార సభ కమిటీ సభ్యులు రవి , సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాధిపద్యాయుడు బాబురావు అన్నారు. ఎటపాక మండలం సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం లోయర్, హయ్యర్ పరీక్షలు ఉపాధ్యాయిని సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల వ్యాప్తంగా 63 మంది విద్యార్థులు పరికకు హాజరైనట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రవి , బాబురావు మాట్లాడుతూ దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో విద్యార్థులు రాణిస్తున్నారు. పాఠశాల దశ నుంచి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు.

# సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో వాసవి యూత్ ఆధ్వర్యంలో "మహా" అన్నదానం

### --దాతల సహకారంతో 15 వేల మందికి పైగా అన్నప్రసాద వితరణ

**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా సామర్లకోటలో పంచారామ క్షేత్రాల్లో ఒకటైన శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దర్శనానికి విచ్చేసిన భక్తులకు సామర్లకోట వాసవి యూత్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో వరుసగా 23వ ఏటా సుమారు 15 వేల మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, కాకినాడ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, ఆలయ చైర్మన్ కంటే బాబు, ఈవో బళ్ల నీలకంఠం తదితరులు హాజరయ్యారు. ఈ అన్నదాన



కార్యక్రమంలో సామర్లకోట కిరాణా యూనియన్ సభ్యులు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ సభ్యులు కుసుమంచి బాబీ, కంచర్ల రాజు, నేతి శేఖర్, ముమ్మిడివరపు ప్రసాద్, కంచర్ల కొండ, కంచర్ల మురళి, దొంతుల శ్రీను, నేతి కిషోర్, కందుకూరి భద్రరావు, గ్రంధి వెంకన్న, నేతి సాయి, బండారు కిరణ్, పేకెటి రమేష్, కంచర్ల



నాగేశ్వరరావు, కుసుమంచి శ్యామ్, నేతి లక్ష్మీనారాయణ, గ్రంధి శ్రీనివాసు, ఆత్కూరి నాని, కంచర్ల వరుణ్, కంచర్ల రమేష్, కటకం సూరిబాబు, నేతి శివ, చోడిశెట్టి నవీన్, వాసవి యూత్ సభ్యులు, మహిళా కిట్టి సభ్యులు పాల్గొని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షించారు

# కంబదూరులో కాలిపోతున్న..పచ్చని చెట్లు.

### బొగ్గుల వ్యాపారులకు కాసుల వర్షం,నిట్ట వాలుతున్న పచ్చని చెట్లు.

### మితిమీరిపోతున్న బొగ్గుల మాఫియా...అటవీశాఖ అనుమతులు ఎక్కడా..?

### అటవీశాఖ అధికారులే.వసూళ్లకు బానిసలా...?

### వసూళ్ల వేటలో పచ్చదనం మాయం..

### ఒక లోడు బొగ్గు రూ.లక్ష నుండి ఒకటిన్నర లక్ష్యకు అమ్మకాలు.

### ఇకనైనా అటవీ అధికారులు బొగ్గుల మాఫియాపై చర్యలు తీసుకుంటారా లేకా - అంతేనా.

**కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి. : ఫిబ్రవరి 15,(ప్రజా జ్యోతి),** కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల్లో పచ్చని చెట్లు, వాటి నుండి ఏర్పడే కలప నిర్మానుష్యంగా కాలిపోవడంలో అనుమానమే లేదు. పచ్చని చెట్ల కాల్చి వాటి నుండి నల్ల బొగ్గు ముసుగులో డబ్బుకు లోబడి వ్యాపారానికి అక్రమ అధికారులుగా, అక్రమానికి బానిసై అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్నారు. పచ్చని చెట్లు నిలువునా నరికి కాల్చి వాటిని బుగ్గిపాలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా కళ్ళ ముందే పర్యావరణం కలుషితమై, బూడిద అవుతున్న, అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్టుగా ప్రవర్తిస్తోంది. దీంతో అక్రమ దారిలో బాటలు వేస్తూ, కాసుల వేటలో పచ్చదనం మాయమైపోతుంది. బొగ్గు కాల్చే స్థావరాలు కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం, కంబదూరు, వంటి వివిధ గ్రామంలో పరిశీలించగా ఎక్కడ చూసినా బొగ్గుల బట్టీలే దర్శనమిస్తూ, ఉన్నాయి. ఈ క్రమంలోనే నియోజకవర్గ రేంజ్ పరిధిలో కుందీర్పి, కంబదూరు, బ్రహ్మసముద్రం, శెట్టూరు మండలాల్లో వివిధ గ్రామాల్లో ఎటు చూసినా బొగ్గుల కాల్చే దృశ్యాలే, ప్రజలకు, కెమెరా కంటికి కనబడుతున్నాయి. ముఖ్యంగా బొగ్గులు కాల్చే నిర్వహణలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే చెట్లను కాల్చి పర్యావరణాన్ని భ్రష్టు





పట్టిస్తున్నారు. పచ్చని చెట్లు కాల్చి వాటి నుండి ఏర్పడే బొగ్గును అమ్మి లక్షల్లో డబ్బును తమ జేబులు నింపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పర్యావరణం పరిరక్షణ కోసం కోట్లాది రూపాయలను చెల్లించి చెట్లను పెంచుతుంటే, ఈ క్రమంలోనే పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణం సున్నా డిగ్రీల శాతం లక్ష్యంగా పరిరక్షించాలని ఉద్దేశంతో పలు పథకాలు చేపడితే...మండలాల్లోని పలు అక్రమ దారులు, అక్రమ అధికారులు ప్రభుత్వ ఆశయాలకు వెన్నుపోట్లు పొడుస్తున్నారు. పచ్చని చెట్లు కాల్చి, బొగ్గును ఉత్పత్తి చేసి కర్ణాటక మరియు తమిళనాడు, బీహార్, మహారాష్ట్ర వంటి ప్రాంతాలకి పట్టణాలకు, డీలర్ల ద్వారా తరలించి భారీ సొమ్మును చేసుకుంటున్నారంటూ గ్రామాల్లో ఆరోపణలు బలంగా నెలకొన్నాయి. ప్రధానంగా ఇతర చెట్లను కూడా నరికి కాల్చి బొగ్గులుగా తయారుచేస్తున్నారు. సుమారు ఒక బొగ్గుల సంచి వెయ్యి రూపాయల ధర వేస్తూ, అక్రమ దారులు సొమ్ము చేసుకుంటున్నారు. లోడు బొగ్గు లక్ష రూపాయల నుండి ఒకటిన్నర లక్షకు అమ్ముకుంటూ ఉన్నారని స్థానికులు చర్చిస్తున్నారు. పట్టపగలు రాత్రి అనకా బొగ్గులు కాలుస్తూనే లీనమై పోయారు వారిని అడిగే నాథుడే లేడా, లేక దానికి సంబంధించిన అటవీ అధికారులు అక్రమంగా కాలుస్తున్న వారికి అనుమతులు ఇచ్చారా, లేకా అటవీ అధికారులు కూడా డబ్బుకు బానిసలై వారితో పాటు కలిసిపోయారా అంటూ గ్రామ ప్రజల్లో అవగాహనలు నెలకొన్నాయి. గతంలో కూడా కుందీర్పి మండల పరిధిలో వివిధ గ్రామాల్లో కూడా వివిధ పంచాయితీల్లో ఒక రైతు మీద అనుమతి ఉంటే, మరి కొంతమంది రైతుల మీద కూడా అనుమతులు లేకుండానే చెట్లను కాల్చి బొగ్గును ఉత్పత్తి చేసి వాటిని అమ్మి డబ్బును చేసుకున్నారు. అదే విధంగానే ఇప్పుడు కూడా ఎన్నో గ్రామా ల్లో ఇలాగే చేస్తూ సొమ్మును చేసుకుంటున్నారని ప్రజల్లో, గ్రామాల్లో ఒక మెరుపు మెరుస్తుంది. ముఖ్యంగా ఇతర శాఖల అధికారులు కూడా బొగ్గుల కాల్చే నిర్వహకులతో ఫోన్ పే, గూగుల్ పేలు ద్వారా డబ్బులు చేతులు మారినట్టుగా గ్రామాల్లోని ప్రజల్లో విమర్శలు కురుస్తున్నాయి. పర్యావరణం పై ప్రభావం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో చాలా వరకు నష్టం జరిగే అవకాశం ఉంటుం దని, ఆనాడు పచ్చని చెట్లు గుంపులు గుంపులుగా ఉంటూ వన్యప్రాణులకు నివాసానికి ఎటువంటి ఇబ్బందులూ కలగ కుండా ఉండేది, కానీ ప్రస్తుతం బొగ్గుల వ్యాపారుల ద్వారా పచ్చని చెట్లు నరికి వేయగా వన్యప్రాణుల జీవనోపాధికి క్రూర ంగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు. బొగ్గుల మాఫియా ముసుగులో డీలర్లు, వారి అసిస్టెంట్లు భారీగా డబ్బును సంపాదించుకొని ఎదిగిపోయారు అనడంలో అనుమానమే లేదు, ఇప్పటికైనా దీనిపట్ల అటవీశాఖ అధికా రులు నిర్లక్ష్యం వీడి శ్రద్ద చూపి, చర్యలు తీసుకోని, పర్యావరణాన్ని కాపా డాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో కూడా ఈ విషయంపై విలేకరులు ఫారెస్ట్ రేంజ్ సెక్షన్ ఆఫీసర్ అటవీ శాఖ అధికారులను నేరుగా కలిసి వివరణ కోరగా, కాలుస్తున్న బొగ్గుల బట్టీలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ ఇంత వరకు కూడా బొగ్గుల మాఫియా ఉద్యమం ఆగడం లేదు, ఇప్పటికైనా దీని పట్ల స్పందన వస్తుందా, అటవీ అధికారులు స్పందించి, చర్యలు తీసుకుంటారా, లేక ఇదే మాదిరిగా ముందుకు సాగుతారాఅనేదానికిఅనుమానాలు నెలకొన్నాయి.!

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు-అడ్వకేట్ రమాదేవి






**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డలో ఆర్ఆర్ అకాడమీలో నిర్వహించిన క్రికెట్ సెలక్షన్స్ కు ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రముఖ న్యాయవాదులు సుబ్బారెడ్డి, రమాదేవి, అడ్వకేట్ టీ వినోద్ భువన శేఖర్ పాల్గొన్నారు. ఆదివారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్ఆర్ అకాడమీ క్రీడా మైదానంలో అండర్ 12, 14 క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాదులు సుబ్బారెడ్డి రమాదేవిలు మాట్లాడుతూ క్రీడలలో మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యా ఉద్యోగాలలో అవకాశంతోపాటు ప్రతిభ ఉన్న కీరాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొని తమ యొక్క తల్లిదండ్రులకు గురువులకు వారి యొక్క జన్మస్థలాన్ని ఇరువురు గుర్తుంచుకునే విధంగా మీరు తయారు కావాలి అన్నారు. వినోద్ మాట్లాడుతూ ఆళ్లగడ్డలో క్రికెట్ క్రీడలను 40 సంవత్సరాల క్రితం శ్రీ సోమల రమణారెడ్డి అన్నగారు క్రికెట్ క్రీడలను తన ప్రాణంతో సమానంగా అభిమానించేవారు అని ఎంతమంది క్రీడాకారులను ఆళ్లగడ్డ నుండి రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడించడం జరిగింది. వారి యొక్క భవిష్యత్తు ఆశయాల కోసం ఆర్ఆర్ అకాడమీ ని ( రమణారెడ్డి) మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , హరి ప్రసాద్ రెడ్డి, మా మిత్రులు, డాక్టర్ సుబ్రమణ్యం మేమందరము కలిసి ఆళ్లగడ్డ క్రీడల అభివృద్ధి కొరకై ఆర్ఆర్ అకాడమీ ని ఏర్పరచడం జరిగినది అని అన్నారు . ఈ సందర్భంగా భువన్ శేఖర్ మాట్లాడుతూ ఎవరైతే గురువు మాటలు తప్పనిసరిగా విని అనుసరిస్తూ ముందుకు వెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ కృష్ణ ప్రతాప్ ఫిజికల్ డైరెక్టర్, కుమార్ ఫిజికల్ డైరెక్టర్ , కృష్ణ క్రికెట్ కోచ్ డిపి సుబ్బారాయుడు మరియు ఆర్ ఆర్ అకాడమీ కోచ్ పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తిరుకళ్యాణ మహోత్సవం

### -స్టార్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం.

### -భక్తులతో కిక్కిరిసిన దేవస్థానం.





**ప్రజాజ్యోతి కూనవరం పిబ్రవరి 15 :** శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం, కుమారస్వామి గుట్ట వద్ద శివరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీతో దేవస్థానం ప్రాంగణం కిక్కిరిసిపోయింది. గొమ్ముగూడెం గ్రామం, కూనవరం మండలం, పోలవరం జిల్లా పరిధిలో ఉన్న ఈ క్షేత్రంలో శివరాత్రి రోజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా భీమవరం చెందిన "స్టార్ గణేష్ యూత్ (అభయాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ)" ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. సేవకులు సమన్వయంతో అన్నప్రసాదాన్ని పంపిణీ చేసి భక్తుల ప్రశంసలు అందుకున్నారు. గ్రామ పెద్దలు, దేవస్థానం నిర్వాహకులు కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శివరాత్రి వేడుకల సందర్భంగా జరిగిన ఈ మహా అన్నదానం కార్యక్రమం భక్తుల హృదయాలను ఆనందంతో నింపింది.

# రాష్ట్ర ఆరోగ్య వైద్య,శాఖ మంత్రివర్యులు గుత్తి మండలం లో పర్యటన





**గుత్తి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలం శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లిరాష్ట్ర ఆరోగ్య వైద్య, విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ వై సత్య కుమార్ యాదవ్ గారు ఆదివారం గుత్తి మండలం చెర్లోపల్లి నందు జరిగే సేవాలాల్ ఉత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా బిజెపి రాయలసీమ జోన్ కిసాన్ మోర్చా ఇంచార్జ్ తెగదొడ్డి తిమ్మారెడ్డి గుత్తి పట్టణం వారి నివాసంలో నందు ఈరోజు ఉదయం అల్పాహారం చేసుకుని కొద్ది సమయం తిమ్మారెడ్డి కుటుంబ సభ్యులతో ముచ్చటించడం జరిగినది. అనంతరం పలువురు ప్రజలు వారి సమస్యను విన్నయించుకోవడం తదుపరి కొంతమంది సామాజిక సేవకర్తలు గుత్తి కోట పరిరక్షణ అభి.వృద్ధి మరియు గుత్తి మండల పలు అభివృద్ధి కార్యక్రమాలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది లివాటికి మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారూ అనంతరం బిజెపి నాయకులు కార్యకర్తలు సంస్థగతంగా గ్రామ స్థాయి బిజెపి కమిటీ బలోపేతం కొరకు కృషిచేసి ముందుకు తీసుకెళ్లాలని సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు తో పాటు ముఖ్య నాయకులు బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ధర్మవరం ఇంచార్జ్ హరీష్ కుమార్ హరీష్ రాష్ట్ర నాయకులు డిబి రంగరాజు జిల్లా కార్యదర్శి బలక నారాయణరెడ్డి పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప మాజీ పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అప్పాల రంగస్వామి రెడ్డి పార్టీ మోహన్ రెడ్డి బావి గడ్డ మనోజ్ కుమార్ కరీం భాషా నూర్ హాసన్ భాష, ప్రేమ్ కుమార్ రాజశేఖర్ రెడ్డి ఆదినారాయణ పవన్ కుమార్, నరసింహారెడ్డి శ్రీనివాస్ యాదవ్ బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శ్రీ సిద్దేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి.





### శివనామ స్మరణతో కృష్ణపట్నం శివాలయం..

**ముత్తుకూరు, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** కృష్ణపట్నం గ్రామంలోని ప్రసిద్ధి చెందిన పురాతనమైనటువంటి శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి అమ్మవార్లను ,సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,ఆదివారం సాయంత్రం దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఎమ్మెల్యే ఆలయానికి విచ్చేశారు, ఆలయాల ఈవోవి,,గిరి కృష్ణ, ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు, ఆలయ ప్రధాన అర్చకులు నగేష్ శర్మ, మధుసూదన్, శర్మలు ఎమ్మెల్యేకు శాలువా, పూల మాలు వేసి వేదమంత్రాలతో సాంప్రదాయ బద్దంగా ఘన స్వాగతం పలికారు, ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, రాగాల శివకృష్ణ,పలువురు ఉన్నారు,అనంతరం ఎమ్మెల్యే స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు , తదుపరి భక్తులకు శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లను ఎమ్మెల్యే పర్యవేక్షించారు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక వసతుల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు, స్థానిక ప్రజలే కాక ఇతర ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తుల విచ్చేసి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు , శివనామ స్మరణతో సిద్దేశ్వర స్వామి ఆలయం మార్మోగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రీడేటేషన్లు అక్రమాలకు డిపిఆర్ఓ అఫీస్ అడ్డా చక్రం తిప్పుతున్న కమిటీ సభ్యుడు.

**పుట్టపర్తి పిబ్రవరి 15: ( ప్రజా జ్యోతి): సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు మంజూరు చేస్తున్న 2026/ 2027 సంవత్సరానికి సంబదించిన అక్రీడేటేషన్లు మంజూరులో ప్రభుత్వం నిబధనాలు తుంగలో తొక్కేశారు. అవినీతి అక్రమాలకు అడ్డాగ మార్చేశారు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం (డిపిఆర్ఓ అఫీస్ ) అడ్డుగోలు వ్యవహారాలకు అడ్డాగా మారింది ప్రదానంగా ఓ అక్రీడేటేషన్ కమిటీ సభ్యుడు నియంతలా మారీ జర్నలిస్టుల అక్రీడేటేషన్లు మంజూరు జాబితాలో ఎవరెవరు పేర్లు నమోదు చేస్తే మాకు ఎంత లాభం అన్న ధోరణి ఒక వైపు మరోవైపు తమకు గిట్టని పలువురు జర్నలిస్టులను వేధింపులకు గురిచేస్తూ అన్ని అర్హతలు ఉన్నసరే ఈ కమిటీ మెంబర్ కు సరిపోని జర్నలిస్టలకు మరియు పత్రికలకు ఏదో ఒక మెలికి పెట్టి పలువురు జర్నలిస్టులకు అక్రీడేటేషన్లు దక్కకుండా చేయడమే ఈయన పంతం దీంట్లో భాగంగానే ఎవరెవరు పేర్లు అక్రీడేటేషన్ జాబితా నుండి తొలగించాలి అనే విషయంలో ఓ అక్రీడేటేషన్ కమిటీ సభ్యుడు కీలకపాత్ర పోషించడం మూలంగా మొదట విడత అక్రీడేటేషన్ అప్రూవల్ జాబితాలో చాలామంది నిజమైన జర్నలిస్టులకు అక్రీడేటేషన్లు రాకపోవడానికి ఈ కమిటీ సభ్యుడు మూ లకరణం అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇందులో భాగంగానే ఆ కమిటీ సభ్యుడు ప్రతి రోజూ డిపిఆర్ఓ కార్యాలయం వద్దకు ఉద్యోగులు కంటే ముందే అఫీస్ కు వెళ్లి కార్యాలయంలో భద్రపరిచిన వివిధ చిన్న పత్రికలకు సంబంధించిన అటెండెన్స్ రెగ్యులర్టీ నమోదు రికార్డులు పరిశీలించే క్రమంలో వాటిని తారుమారు చేసినట్లు పలువురు జర్నలిస్టలు ఆరోపిస్తున్నారు అక్రీడేటేషన్ జాబితాలో నేను సూచించిన వారి పత్రికలు వారి పేర్లు మాత్రమే నమోదు చేయాలని డిపిఆర్ఓ సిబ్బందిపై ఒత్తిడి చేసినట్లు ఈ కమిటీ సభ్యుడు తీరుపై సాటి కమిటీ సభ్యులులే దుమ్మెత్తి పోస్తున్నారు కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్లు ఈ అక్రీడేటేషన్ కమిటీ సభ్యుడు తీరు ఉందన్న విమర్శలు ఉన్నాయి.. ఇది ఇదిలా ఉండగా.... డిపిఆర్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ చిరుద్యోగి తన సామాజిక వర్గానికీ చెందిన వారి పత్రికలకు అర్హత ఉన్న లేకున్నా అటెడెన్స్ రెగ్యులర్టీ ఉన్న లేకున్నా వారి సామాజిక వర్గం జర్నలిస్టులకు పత్రికలు ఆన్లైన్ చేయడం మొదలు కొని అక్రీడేటేషన్ జాబితాలో నమోదు అక్రీడేటేషన్లు అప్రూవల్ వరకు అన్ని తానే అయ్యి తన సామాజిక వర్గానికి అక్రీడేటేషన్లు మంజూరులో కీలక పాత్ర పోషించినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి డిపిఆర్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఆ చిరుద్యోగిపై అక్రీడేటేషన్లు మంజూరు చేస్తానని అక్రమాలకు తెరతీసినట్లు ఆ చిరుద్యోగిపై విమర్శలు ఉన్నాయి ఈ చిరుద్యోగి అక్రమాలకు అజం పోయడంలో కీలకపాత్ర వహించి జర్నలిస్టుల అక్రీడేటేషన్ మంజూరుకు సంబదించిన జాబితాలో అనర్హుల పేర్లు నమోదు చేయడం అక్రమ ఆన్లైన్ చేయడంలో అక్రమాలకు తెరతీయడంలో ఇదే శాఖలో పనిచేస్తున్న ఆ చిరుద్యోగి ప్రధానభూమిక పోషించినట్లు ప్రచారం జరుగుతుంది ముఖ్యంగా ఆ ఉద్యోగి సామాజిక వర్గానికీ సంబదించిన పత్రికలకు అర్హత ఉన్న లేకున్నా పత్రికలు ఆన్లైన్ చేయడం అక్రీడేటేషన్ జాబితాలో పొందుపరిచి అప్రూవల్ కు పంపించిన ఘనత డిపిఆర్ఓ శాఖలో పనిచేస్తున్న ఆ చిరుద్యోగి కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి వీటిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపితే అక్రీడేటేషన్లు మంజూరులో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తాయని పలువురు జర్నలిస్టులు కోరుతున్నాను

# కానిస్టేబుల్ వెంకట్ జ్ఞాపకాల్లో.. పేదవాడి ఆకలి తీర్చే సంకల్పం.

.సేవా కార్యక్రమంతో మానవత్వాన్ని చాటిన కుటుంబ సభ్యులు

మనం చేసే దానాలలో అత్యంత పవిత్రమైనది అన్నదానం. తోటి మనిషి ఆకలి తీర్చడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి.

వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహణ

పెట్రోలింగ్ విధుల్లో మరణించిన కానిస్టేబుల్‌కు కుటుంబం నివాళి




**పోలవరం ప్రతినిధి, ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి )** :పేరాయిగూడెం కు చెందిన కానిస్టేబుల్ నార్లపాటి వెంకట నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించారు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన వెంకట నాగేశ్వరరావు ఐదేళ్ల క్రితం రాత్రి పెట్రోలింగ్ విధుల్లో ప్రమాదానికి గురై మరణించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు ఆదివారం ప్రత్యేకంగా అన్నదానం చేపట్టారు.ఈ సందర్భంగా అశ్వారావుపేటలోని అమ్మ సేవా సదనం వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు అన్నదానం నిర్వహించి వారికి భోజనాన్ని అందజేశారు. ఆయన తల్లిదండ్రులు దశరథ్, దుర్గమ్మ, భార్య నాగాంజలి, పిల్లలు జాహ్నవి, అభినవ్ జయ్ సూర్యతో పాటు అత్తమామలు సుందరి శ్యామల, తగరం యర్రయ్య పాల్గొని వెంకట్ సేవలను స్మరించారు. వృద్ధులకు భోజనం పెట్టి వారి ఆశీస్సులు పొందారు.సేవా కార్యక్రమం సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సమాజానికి సేవ చేసిన వెంకట్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రజల రక్షణ కోసం విధుల్లో ఉండగా ప్రాణాలు కోల్పోయిన ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.వృద్ధాశ్రమ నిర్వాహకులు కుటుంబ సభ్యుల సేవా భావాన్ని అభినందించారు. సమాజానికి సేవ చేసిన పోలీస్ సిబ్బందిని స్మరించుకోవడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ అన్నదానం కార్యక్రమం వృద్ధులకు ఆనందాన్ని కలిగించడంతో పాటు వెంకట్ జ్ఞాపకాలను మరోసారి సజీవం చేసింది.

# శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు. భక్తులకు మహా అన్నదానం



**చింతూరు ఫిబ్రవరి 15ప్రజాజ్యోతి :** చింతూరు మండలంలోని శివాలయాల్లో శివనామ స్మరణతో మారుమోగిపోయాయి. చింతూరులోని శబరి నది ఒడ్డున వున్న శివాలయం లో ఆదివారం ఉదయం భక్తులు శబరి నది జలంతో అభిషేకం నిర్వహించారు. విశిష్ట పూజలు నిర్వహించారు. అలాగే పక్క రాష్ట్రమైన కుంట గ్రామం లోని మణికేశ్వర ఆలయంలో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చట్టి లోని గాదె రామలింగేశ్వర ఆలయంలో పూజారులు అభిషేకాలు నిర్వహించారు. ప్రతి ఏడాది లాగే తిరునాళ్లు నిర్వహించారు. ఇచ్చటకు చత్తీస్గడ్, ఒరిస్సా రాష్ట్రం నుండి భక్తులు అశేషంగా హాజరై పూజా ది కార్యక్రమాలు నిర్వహించారు. భద్రాచలం భక్తులు రామారావు(క్రషర్ ) వారి స్నేహితులు ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది ఎన్ని వేలమంది హాజరైనా వచ్చిన వారందరికీ మహా అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులైన, ఐ టీ డి ఎ పి ఓ శుభమ్ నొక్వాల్, ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు సిఐ గోపాలకృష్ణ, ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ మల్లికార్జున్, దొర సమ సిబ్బంది తో విస్తృతంగా బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటీ వాలంటీర్లను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసి జాతీయ రహదారిపై వాహనాలు ఒక క్రమ పద్ధతిలో నిలుపుదల చేశారు.శివాలయం దగ్గర లో చింతూరు లోని హరే శ్రీనివాస కోలాటబృందం చేసిన కోలాటం భక్తులను ఆకట్టు కుంది. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అధికారుల పర్యవేక్షణలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

# మహా అన్నదానం

కాకతీయుల కాలం నాటి కుమారస్వామి గుట్టపై న శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ విద్యావేత్త నంది కొండ వెంకన్న స్టార్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసిన ఆలయ కమిటీ



**కూనవరం ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మర్రిగూడెం పరిధిలో కుమారస్వామి గుట్టపై వెలసిన శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ ం లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని మహా అన్నదాన కార్యక్రమం ప్రముఖ విద్యావేత్త నందికొండ వెంకన్న. అభయాంజనేయ స్వామి ఆలయ ఉత్సవ కమిటీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఆల యానికి తరలివచ్చే భక్తులకు సకల సౌకర్యాలతో ఆ దేవతామూర్తులను నిరభ్యంతరంగా దర్శనం చేసు కొని ప్రసాదం స్వీకరించే విధంగా భక్తులకు సౌకర్యా లు కల్పించారువీరి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేయడం జరిగింది ఈ సంద ర్భంగా ప్రముఖ విద్యావేత్త నందికొండ వెంకన్న మాట్లాడుతూ స్వస్థలం పై ఉన్న అభిమా నంతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పై భక్తితో ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమం ఆనవాయితీగా కొనసాగుతుందని కాకతీయుల లో నిర్మితమైన ఈ ప్రాచీన ఆలయం చా రిత్రక ప్రాధాన్యం కలిగి ఉందని ఇటువంటి పుణ్యక్షేత్రంలో భక్తులకు అన్నదానం లాంటి సేవ చేయడం భాగ్యంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు అన్నదానం చేసిన నందికొండ వెంకన్నకు గణేష్ యూత్అభయాంజనేయ స్వామి కమిటీ వారికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు

# పోరుమామిళ్లలో శివనామస్మరణ శివాలయాలకు పోటెత్తిన భక్తులు..



**పోరుమామిళ్ల అర్బన్ ఫిబవరి 15( ప్రజా జ్యోతి ప్రతినిధి) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాల త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం భక్తుల రద్దీతో కోలాహలంగా మారింది.ప్రత్యేక పూజలు అభిషేకాలు శనివారం తెల్లవారుజామున 5 గంటల నుంచే భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దర్శనానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణమంతా “ఓం నమః శివాయ” అనే శివనామస్మరణతో మారుమోగింది.మెరుగైన ఏర్పాట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు భక్తులు క్రమపద్ధతిలో వెళ్లేలా బారికేడ్లు ఏర్పాటు చేశారు. తాగునీరు, వంటి కనీస వసతులను కల్పించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం



**రామాపురం ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని రామాపురం లక్కిరెడ్డిపల్లి రహదారిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో వెలసిన శైవ క్షేత్రంలో ఆదివారం పా ర్వతీ పరమేశ్వరులు కల్యాణ మహోత్సవాన్ని మాజీ మార్కెట్ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పరమేశ్వరునికి పంచామృ తాలతో అభిషేకం మహాలంకరణ తరుపది అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్స వాన్ని నిర్వహించారు ఈ కళ్యాణోత్సవం తిలకించుటకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వంద లాది మంది భక్తులు విచ్చేసి స్వామి కళ్యాణంలో పాల్గొని తరించారు వచ్చిన భక్తాదులకు పంచామృతం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు తదుపరి స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో రామాపురం మండలం పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాల సమర్పణ


-దివంగత శ్రీమంతుల సీతారామారావు కుటుంబం నుంచి స్వామివారికి భక్తి కానుకలు.



**కూనవరం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 15 :** కుమారస్వామి గుట్ట పై వెలిసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు, పూల మాలలను కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు దివంగత శ్రీమంతుల సీతారామారావు కుటుంబ సభ్యులు సమర్పించారు.పోలవరం జిల్లా కూనవరం మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీమంతుల సీతారామారావు గారి సతీమణి పార్వతి, కుమార్తె, అల్లుడు పరిటాల చంద్ర శేఖర్, సంధ్యారాణి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ పట్టు వస్త్రాలను మాజీ చైర్మన్ చిలకం హరినాధబాబు, సత్యవతి దంపతులు చేతుల మీదుగా ఎండోమెంట్ శాఖ అధికారులకు అందజేశారు. అనంతరం అధికారులు వాటిని దేవస్థానం పూజారికి అందించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కిర్లంపూడి శివాలయంలో ముద్రగడ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు





**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** మాజీ మంత్రి,వైసీపీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం దంపతులు,ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు దంపతులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కిర్లంపూడిలోని చారిత్రాత్మక శ్రీ ఉమా వైద్యనాదేశ్వర ఆలయాన్ని సందర్శించి అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని,ఆయన అనుగ్రహంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,సుఖశాంతులు కలగాలని వారు కోరుకున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి ప్రస్తానానికి మందడుగు వేసేలా రూపొందిన బడ్జెట్ ను జనసేన పార్టీ సంపూర్ణంగా స్వాగతిస్తోంది...

అన్ని రంగాలకు సమ ప్రాధాన్యం ఇచ్చిన బడ్జెట్

గ్రామాల అభివృద్ధికి పుష్కలంగా నిధుల కేటాయింపు

- 2026--27 బడ్జెట్‌లో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు రూ. 22,942 కోట్ల కేటాయింపు హర్షనీయం...

- గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** గత ప్రభుత్వ పాలన లో జరిగిన విధ్వంసాన్ని గాడి లో పెట్టే ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళు తుందని వాసగిరి మణికంఠ కూటమి ప్రభుత్వానికి ధన్యవా దాలు తెలిపారు.ఆయన మాట్లా డుతూ ప్రతి అడుగు లోనూ అభివృద్ధి... అర్హులైన వారిందరికీ సంక్షేమం అనే లక్ష్యమే కూటమి ప్రభుత్వానికి రథ చక్రాలు'. దీనిని ప్రస్ఫుటిం చేలా రాష్ట్ర బడ్జెట్ రూపుదిద్దు కుంది. అన్ని రంగాలకు తగిన ప్రాధాన్యం ఇస్తూ, రాష్ట్ర భవి ష్యత్తుకు బాటలు వేసేదిగా రాష్ట్ర బడ్జెట్ ఉంద'ని గత పాలకుల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి, చూపుతున్న చొరవ బడ్జెట్ లో కనిపించా యన్నారు. అంతా ఒక్కటై ముందడుగు గతంలో ఎన్నడూ లేనివి ధంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు అభి వృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నాయి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి నిలిపి గ్రామాల్లో అభివృద్ధి బాటలు వేస్తున్నారు. కీలకమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ.22,942 కోట్ల కేటాయింపు చేయడం మరింత ఊతం ఇచ్చినట్లు అవుతుంది. ఫలి తంగా పల్లెలు మరింతగా కళకళలాడుతాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నప్ప టికీ సూపర్ సిక్స్ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత నిస్తూ కూటమిలోని మూడు పార్టీల నాయకులు ఐక్యంగా ముందుకు వెళ్లడం శుభపరిణా ముని వ్యాఖ్యానించారు.

# శివయ్య నామస్మరణతో..ఆధ్యాత్మిక పులకింత: ఎటపాకలో మిన్నంటిన శివరాత్రి సంబరాలు!






## ఆదిదంపతుల కల్యాణాన్ని తిలకించిన భక్తజనం

**ఎటపాక, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎటపాక మండలం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. మండల ంలోని గోదావరి నది పరివా హక ప్రాంతంలో గల శైవక్షే తాలు భక్తుల రాకతో కిటకిట లాడాయి. గన్నవరం, గొల్లగూ డెం, బుట్టాయిగూడెం, నెల్లిపా క పుష్కర ఘాట్ వద్ద వేకువ జాము నుంచే భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి, స్వామివా రిని దర్శించుకున్నారు. "ఓం నమః శివాయ" అనే పంచా క్షరీ మంత్రోచ్ఛారణలతో ఆల య ప్రాంగణాలు మార్మో గాయి.

**కన్నులపండువగా ఆదిదంపతుల కల్యాణం:** శివరాత్రి పర్వదినాన మండలంలోని ప్రధాన ఆలయాల్లో శివపార్వతుల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆదిదంపతుల కల్యాణ ఘట్టం కనువిందుగా సాగింది. లోక కల్యాణం కోసం జరిగిన ఈ దివ్య వేడుకను వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**పోలీసుల పకడ్బందీ బందోబస్తు:** భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటపాక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీఐ ఎం.కన్నపరాజు, ఎస్సై జి .అప్పలరాజు పర్యవేక్షణలో పకడ్బ ందీ ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ముఖ్యంగా పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రక్షణ కోసం గట్టి బందోబస్తు నిర్వహించి, యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎటపాక పోలీసులు శ్రమించారు.

**పంచాయతీలు – ఆలయ కమిటీల సమన్వయం:** భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రామ పంచాయతీలు మరియు ఆలయ కమిటీలు సంయు క్తంగా మెరుగైన వసతులు కల్పించాయి. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులు వేచి ఉండేందుకు ప్రత్యేక క్యూ లైన్లు, నీడ కోసం షామియానాలు ఏర్పాటు చేశారు.గన్నవరం గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, రహదారులపై దుమ్ము లేవకుండా నిరంతరం వాటరింగ్ చేయిస్తూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించింది.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పంచాయతీలు మరియు కమిటీల తరపున ప్రతిచోటా తాగునీటి సౌకర్యం,చలివేంద్రాలను ఏర్పాటు చేసి భక్తుల దాహార్తిని తీర్చారు.

**వైద్య శిబిరాలు ఏర్పాటు:** అత్యవసర సేవల కోసం గౌరీదేవిపేట, నెల్లిపాక, లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

**అన్నప్రసాదం:** దైవదర్శనం అనంతరం భక్తుల కోసం ఆలయ ప్రాంగణాల్లో భారీగా అన్న ప్రసాద వితరణ జరిగి ంది.ఆలయ ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.మొత్తంగా ఎట పాక మండలంలోని శైవక్షేత్రాలన్నీ శివయ్య నామస్మరణతో, భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుకున్నాయి

# మహా శివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దంపతులు.





జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ దంపతులు,

పోలవరం మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని.

టీ.నర్సాపురం మండల అధ్యక్షుడు అడపా నాగరాజు,

కొయ్యలగూడెం సొసైటీ అధ్యక్షుడు దుగ్గిన శ్రీనివాస్.

**పోలవరం ప్రతినిధి ఫిబ్రవరి..15 ( ప్రజాజ్యోతి) :** మహా శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కుటుంబ సమేతంగా పట్టిసీమకు విచ్చేశారు. గోదావరి నదీ తీరంలోని పెర్రీ పాయింట్ వద్ద నుండి కాలి నడకన ఆలయానికి చేరుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అధికారులు, అర్చకులు మేళ తాళాల నడుమ ఘన స్వా గతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొ ందిం చేదని, భక్తి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరికి స్వామివారి అను గ్రహం కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఆలయ పరిసరాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమ గ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా మెడికల్ క్యాంపును సంద ర్శించి అక్కడ తగిన సంఖ్యలో బెడ్లు లేవని గమనించారు. భక్తులకు అత్యవసర సేవలు అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి, వెంటనే అదనపు బెడ్లు, వైద్య సిబ్బంది, అవసరమైన మం దులు అందుబాటులో ఉంచాలని ఫోన్ ద్వారా ఆదేశిం చారు.పండుగ సందర్భంగా భారీగా భక్తులు తరలివస్తుం డటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండటం గమనించిన ఎమ్మెల్యే స్వయంగా కారు దిగి పోలీసులతో కలిసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. వాహన రాకపోకలను సక్రమంగా నిర్వహించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టా రు. భక్తుల సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఉత్సవాల నిర్వహ ణలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రతి విభాగం సమన్వయంతో పని చేసి భక్తులకు నీరు, పారిశుద్ధ్యం, వైద్యం, రవాణా వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిం చాలని స్పష్టం చేశారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి సేవలను విస్తరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ దంపతులు, పోలవరం మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని, కోయిలగూడెం మండల అధ్యక్షుడు తోట రవి, టీ.నర్సాపురం మండల అధ్యక్షుడు అడపా నాగరాజు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, మన్నీడి సాయిబాబా, కొయ్యలగూడెం సొసైటీ అధ్యక్షుడు దుగ్గిన శ్రీనివాస్, మామిడిపల్లి స్వాతి, చీకట్ల సాయి, తెలగంశెట్టి రాము, సీత తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద పాల్గొన్నారు.

# గుండ్రాళ్ల కోన పురాతన దేవాలయం వైభవం

## ప్రకృతి అందాలతో గుండ్రాళ్ల కోన ఆధ్యాత్మిక క్షేత్రము గా గుర్తింపు



**ఫిబ్రవరి 15 మైలవరం ( ప్రజా జ్యోతి ) :** గుండ్రాళ్ల కోన ప్రాంతం, మైలవరం మండలం,కడప జిల్లాలో దొడియం గ్రామ సమీపంలో ఉన్న ఆధ్యాత్మిక ప్రకృతిఅందాల కేంద్రంగా గుర్తింపు పొందుతోంది.వందల సంవత్సరాల క్రితం నుంచే ఈ ప్రాంతలో గుడి ఉందనిస్థానిక పెద్దలు చెబుతున్నారు.ఈ కోనలో ఉన్న పాత భారీ చెట్టు కింద శివుడు విగ్రహం ప్రతిష్టించబడి ఉంది. ఒకప్పుడు పెద్ద రాయి కింద గుడి ఉన్నపటికీ ఇపుడు గ్రామ పెద్దలచేత మరింత బాగా గుడిని కొత్తగా రూపొందించడం వల్ల భక్తులు ముందుగా శివుడిని దర్శించుకుని పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అదే ప్రాంతంలో సుమారు నాలుగు మీటర్ల సమీప దూరంలో వేంకటేశ్వర స్వామి విగ్రహం కూడా ఉండటంతో ఒకే చోట రెండు దేవాలయాల దర్శనం చేసుకునే అవకాశం భక్తులకు లభిస్తోంది.ఈ కోన చుట్టూ సహజంగా ఏర్పడిన కోనేరు, చిన్న జలపాతాలు, రాళ్ల కొండలు ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరగడంతో ప్రకృతి అందాలు మరింత వెలుగులోకి వస్తాయి. ప్రశాంత వాతావరణం కారణంగా భక్తులు, సందర్శకులు ఎక్కువగా ఈ ప్రాంతానికి వస్తున్నారు.దొడియం గ్రామం సహా పరిసర గ్రామాల ప్రజలు తరచూ కుటుంబాలతో కలిసి ఇక్కడికి వచ్చి పూజలు నిర్వహిస్తున్నారు. పండుగలు, ప్రత్యేక రోజుల్లో భక్తుల రద్దీ అధికంగా కనిపిస్తుంది. కొన్ని సందర్భాల్లో గ్రామస్థులు కలిసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగుతోంది.ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే భవిష్యత్తులో పర్యాటక కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. తాగునీరు, భక్తులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించి మరింత మంది సందర్శకులు వచ్చే విధంగా ఏర్పాటు చేశారు

# హరోంహరా శంకరా..

## ప్రొద్దుటూరు లో ఘనంగా మహా శివరాత్రి పర్వదిన వేడుకలు

**ఫిబ్రవరి 15 డాక్టర్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** మహాశివరాత్రి పర్వదినాన్ని ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెల్లవారు జామున 3 గంటలకు స్వామివారి సుప్రభాత సేవ, స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి విశేష కుంకుమార్చనలు, రుద్ర హోమం స్వామి అమ్మవార్ల కళ్యాణం, అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం భరతనాట్యం, స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం, కోలాటం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లింగోద్భవ సమయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు



కలగకుండా ఆలయ కార్య నిర్వహణాధికారి కే.వి.రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు. అదేవిధంగా పట్టణంలోని పెన్నానది తీరాన రామేశ్వరంలో, సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైన శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం,శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలను ఆలయ ఈఓ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం 3గంటల నుండి స్వామి వారికి అభిషేక కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటలకు శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం, అనంతరం ముత్యాల తలంబ్రాలు, ప్రసాద వితరణ, రాత్రి 9 గంటలకు రామేశ్వరం పురవీధుల నందు గ్రామోత్సవం, తదువరి 12 గంటలకు లింగోద్భవ సమయాన మహాన్యాస పూర్వక అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్య నారాయణ స్వామి వారి ఆలయంలోని కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ఉదయం రుద్రాభిషేకాలు, సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల శాంతి కళ్యాణం నిర్వహించారు.

## శంభో శంకరా ...హర హర మహా దేవా... మహాశివరాత్రి పర్వదినం...

### కుండాలేశ్వరంలో పోటెత్తిన జనం....








**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** దక్షిణ కాశీగా పేరుపొందిన కుండలేశ్వరం పుణ్యక్షేత్రంలో స్వామివారిని దర్శించి కునేందుకు నలుమూలల నుండి వేలాదిగా తరలి వచ్చారు,మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో శివలింగానికి విశేష పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కాళ్ళకూరి కామేశ్వర రావు ఆధ్వర్యంలో విశేష పూజలు అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు.బారులు తీరిన జనం భక్తి పరవశ్యంతో స్వామి వారిని దర్శించుకున్నారు.తెల్లవారు జామున స్వామి వారిని భక్తులు విశేష సంఖ్యలో దర్శించుకున్నారు.స్వామి వారి సన్నిధిలోని నందీశ్వరునికి పూజలు నిర్వహించారు.ఆలయ సమీపంలో భక్తుల సహకారంతో బారీ అన్న సమారాధన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి కె మాధవి, అమలాపురం డి.ఎస్.పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్, మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, మురముల్ల వీరేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు త్సవటపల్లి నాగేంద్రరావు(నాగు ), నాయకులు గోకర కొండ సత్యనారాయణ, అక్కల శ్రీధర్, పి ఎస్ ఎన్ రాజు, ఈ ఓ సత్య వెంకట దుర్గ, ఎస్సై అవినాష్ తదితరులు పాల్గొన్నారు

## శివాలయంలో కన్నుల పండుగగా శ్రీ శివపార్వతుల కళ్యాణం

### ఆనవాయితీగా నిర్వహించిన ఆసం రఘురామిరెడ్డి వారి కుటుంబసభ్యులు





**ఫిబ్రవరి 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా ప్రొద్దుటూరు శ్రీ అగస్తేశ్వర స్వామి దేవస్థానం (శివాలయం) నందు శ్రీశివపా ర్వతుల కళ్యాణాన్ని ఆనవాయితీగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహి ంచి స్వామి వారికి పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు ఇతర పూజాసామాగ్రిని సమర్పించడం జరిగినది.కన్నుల పండుగగా జరిగిన ఈ శివపార్వతి గంగాదేవిల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తిలకించారు. కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య ,మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి ,శివాలయం పాలకమండలి సభ్యులు, నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి,బొగ్గుల సుబ్బారెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్ పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు.

## హిందీతో ప్రపంచ దేశాల్లో రాణించే అవకాశాలు

### ప్రశాంతంగా ముగిసిన డీబీహెచ్‌పీ లోయర్,హయ్యర్ పరీక్షలు



**ఎటపాక, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**హిందీ భాషలో ప్రావీణ్యం సాధిస్తే ప్రపంచ దేశాల్లో రాణించే అవకాశాలు విస్తృతంగా ఉంటాయని దక్షిణ భారత హిందీ ప్రచార సభ కమిటీ సభ్యులు రవి పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే హిందీపై పట్టు సాధించాలన్నారు. సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.ఎటపాక మండలం సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం డీబీహెచ్‌పీ లోయర్, హయ్యర్ పరీక్షలు ఉపాధ్యాయిని సునీత ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా మొత్తం 63 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రవి, బాబురావు మాట్లాడుతూ హిందీ భాష దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ఉపాధి అవకాశాలను విస్తరించిందన్నారు. చిన్న వయస్సు నుంచే భాషపై అవగాహన పెంపొందించుకుంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని సూచించారు. హిందీ పరిజ్ఞానం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని అభిప్రాయపడ్డారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్, మరణాయుధం స్వాధీనం




**ఫిబ్రవరి 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** ప్రొద్దుటూరు నాగులకట్ట వీధి లో ఈనెల 13వ తేదీ రాత్రి జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసి, అతని నుండి మరణాయుధం స్వాధీనం చేసుకున్నామని వన్ టౌన్ సిఐ కొండారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆయన ఈ విషయమై మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ఎన్జీవో కాలనీకి చెందిన గువ్వల సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు (33) అనే వ్యక్తి కార్పెంటర్ మరియు డ్రైవర్ గా జీవించే వాడని, ప్రొద్దుటూరు కు నాగులకట్ట వీధికి చెందిన కూరాకు వినయ్ తో మృతుడు ఐదు రోజుల క్రితం కలిసి మద్యం సేవించే సమయంలో జరిగిన గొడవలో మృతుడు నిందితుడిని కొట్టిన విషయంపై పగ పెంచుకుని 13వ తేదీ సుబ్బును వినయ్ కత్తితో గొంతు భాగంలో పొడిచి హత్య చేసినట్లు మృతుని భార్య అయిన గువ్వల రమా అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా ఆదివారం జమ్మలమడుగు రోడ్డు, బొల్లవరం బస్ షెల్టర్ వద్ద వన్ టౌన్ సిఐ కొండా రెడ్డి, త్రీ టౌన్ ఎస్సై సంజీవ రెడ్డి సిబ్బంది తో కలిసి అరెస్ట్ చేశారని వివరించారు. అరెస్టు సమయం లో అతని వద్ద నుండి మృతుడు అయిన గువ్వల సుబ్రహ్మణ్యం ను చంపడానికి ఉపయోగించిన కత్తిని స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో త్రీ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వర స్వామి కొనలో మహా శివరాత్రి వేడుకలు

### శివ పార్వతుల కళ్యాణం భక్తులను అలరించింది.

### ప్రత్యేక పూజలు అభిషేకాలతో అగస్త్యేశ్వర స్వామి కోన

**ఫిబ్రవరి 15 మైలవరం (ప్రజా జ్యోతి) :** మైలవరం మండల పరిధిలోని అగస్త్యేశ్వర స్వామి కోనలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ భారీగా కనిపించింది. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు భక్తి భావంతో దర్శించుకున్నారు. అదేవిధంగా భజనలు, కోలాటాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణలో పాల్గొన్నారు. భక్తులకు తాగునీరు, ప్రసాదం వంటి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు.ఆగస్టేశ్వర స్వామి కోన నుండి చూడగా గండికోట కూడా బాగా కనిపించడం వల్ల పర్యాటక ప్రాంతంగ మారింది.సుదూర ప్రాంతాల నుండి భక్తుల కోసం ప్రత్యేక బస్ సర్వీసులు అలాగే ఎమర్జెన్సీ ప్రాథమిక కేంద్రం. భక్తుల రద్దీ దృశ్య పోలీస్ బందోబస్త్ చర్యలు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.












## వ్యక్తిగత దూషణలకు దిగితే భయపడను - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష




**ఫిబ్రవరి 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వ్యక్తిగత దూషణలకు దిగితే భయపడనని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష ఆదివారం ఒక ప్రకటనస స్పష్టం చేసారు. కొన్ని రోజుల క్రితం తాను ప్రస్తావించిన విషయం ఒక వ్యక్తి గురించి కాదని, ఒక విధానం గురించి అన్నారు. మసీదుల్లో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం సమంజసమా అనే ప్రశ్ననే తాను లేవనెత్తానని వివరించారు. అయితే ఆ విషయానికి సమాధానం చెప్పకుండా, లేవనెత్తిన ప్రశ్నను తప్పుదోవ పట్టించేందుకు వ్యక్తిగత దూషణలు, అసత్య ఆరోపణలు, నా కుటుంబ సభ్యుల గురించి తప్పుడు ప్రచారం చేయడం జరుగుతోందని, ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదని స్పష్టం చేశారు. వ్యక్తిగత దాడుల ద్వారా అసలు అంశాన్ని మళ్లించడం సరైన రాజకీయ సంస్కృతి కాదని, తాను వ్యక్తిగత విమర్శలకు దిగజారనని తెలిపారు. ప్రజల ప్రయోజనం కోసం, సత్యం కోసం, సరైన విషయంపై చర్చ కొనసాగించడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రార్థనా మందిరాల్లో (గుడులు, మసీదులు, చర్చిలు) రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం తగదని సూచించారు.

## వైభవంగా మహాశివరాత్రి మహోత్సవాలు, శివ కృష్ణ



**ముత్తుకూరు, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి )**కృష్ణపట్నం గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోగల అతి పురాతనమైనటువంటి దేవతలచే నిర్మించబడి భక్తులచే నిత్యం ఆరాధించబడుతున్న శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ మనుమ సిద్దేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా భక్తులకు సౌకర్యార్థం మౌలిక వసతులను దేవాదాయ శాఖ ఎన్నడు లేనివిధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేసిందని కృష్ణపట్నం గ్రామం టిడిపి నాయకులు రాగల శివకృష్ణ తెలిపారు,మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయన ఆదివారం ఉదయం ఆలయానికి విచ్చేశారు ఈ సందర్భంగా ఆలయాల ఈవో గిరి కృష్ణ టిడిపి నాయకులు శివకృష్ణకు కండువా వేసి ఆహ్వానం పలికారు, అనంతరం రాగాల మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి దేవదాయ శాఖ భక్తుల సౌకర్యార్థం,వైద్యం, మంచినీరు, మొబైల్ టాయిలెట్లు, పోలీసు, ఎలక్ట్రికల్,అవుట్ పోస్టులు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు, అదే విధంగా క్యూ లైన్ లో వేచి ఉండే భక్తులకు ప్రత్యేకించి మజ్జిగ ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్, లను అందించడం సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు అలాగే స్వామి వారి దర్శనార్థం సుదీర్ఘ ప్రాంతాల నుంచి పలు వాహనాల్లో వచ్చేటువంటి భక్తులు వాహనాలను పార్కింగ్ చేసే విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఈసారి ప్రత్యేకించి వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని ఆయన పేర్కొన్నారు, కృష్ణపట్నం పోర్ట్ వారి సహకారంతో భక్తులకు అన్నదానం,పెద్ద ఎత్తున పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారని తెలిపారు, అదేవిధంగా స్వామి అమ్మవార్లను దర్శించుకునే సమయంలో గుడికి వచ్చేటువంటి భక్తులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిక బోర్డు లు ద్వారా సూచనప్రాయంగా తెలియజేశారని ఆయన అన్నారు, సుమారు పదివేల మంది భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామిని దర్శించుకునే ఆకాశం ఉందని రాగాలు తెలియజేశారు.

## ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఆదిలాబాద్ జడ్జి

**జూలూరుపాడు :** మహాశివరాత్రి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో ప్రసిద్ధ స్వయంభూ క్షేత్రమైన శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారిని ఆదిలాబాద్ జిల్లా జడ్జి కాళ్లూరు ప్రభాకర్ రావు కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వి.ఎల్. వెంకట్రావు, ప్రధాన పౌరోహితులు తెలికిచర్ల మధు కుమార్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భగుడిలో జడ్జి ప్రభాకర్ రావు ప్రత్యేక అభిషేకాలు, గోత్రనామార్చనలు తదితర విశేష పూజలు నిర్వహించారు. మండలంలోని శైవ క్షేత్రాలు, ఇతర దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కాకర్ల గ్రామం సమీపాన పాలగుట్టపై స్వయంభూగా వెలసిన రుక్మిణీ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో శివరాత్రి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు.

## ఎక్స్అఫీషియో కోసం అక్రమంగా ఓటు నమోదు చేయించుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ.. ఆధారాలు బయటపెట్టిన కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్ మున్సిపల్ పీఠం కోసం కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు తెరలేపింది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో తనకు ఓటు లేకున్నా ఎక్స్అఫీషియో కోసం కాంగ్రెస్ ఎమ్మెల్సీ దండే విఠల్ అక్రమంగా తప్పుడు ఓటు నమోదు చేయించుకున్నారు. దీనికి సంబంధించి ఆధారాలను సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బయటపెట్టారు. ఈ 16న జరిగే ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్నాడని.. దానిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని కోనేరు కోనప్ప ఆరోపించారు. ఎక్స్అఫీషియో ఓటు వేసేందుకు ఎమ్మెల్సీ దండే విఠల్ చేత తప్పుడు మార్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు నమోదు చేయించిందని తెలిపారు. దండే విఠల్‌కు ఎక్స్అఫీషియో ఓటు వేసేందుకు అర్హత లేదని పేర్కొన్నారు. దీనిపై తక్షణమే దర్యాప్తు జరిపి, విఠల్ ఓటును తొలగించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారులకు కోనేరు కోనప్ప ఫిర్యాదు చేశారు. విఠల్‌ను ఎక్స్అఫీషియో సభ్యుడిగా కొనసాగించకూడదని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు మొండిచేయి..

**ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పరాజయం**

**పదకొండు స్థానాలకే పరిమితం**

**టికెట్ల పంపిణీలో వర్గపోరు**

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డుల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ కేవలం పదకొండు స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. పలు వార్డుల్లో హస్తం పార్టీ మూడో స్థానానికి పరిమితమైంది. టికెట్ల పంపిణీ నుంచి ఆ పార్టీలో వర్గ విభేదాలు బహిర్గతమయ్యా. గతంలో ఇతర పార్టీల నుంచి హస్తం పార్టీలో చేరిన సిట్టింగ్ కౌన్సిలర్లు తమకు టికెట్ వస్తుందని ఆశతో ఉండగా.. గ్రూపు రాజకీయాలతో ఆశావహులకు టికెట్లు దక్కలేదు. దీంతో పలు వార్డుల్లో వారి రెబల్స్‌గా పోటీ చేశారు. ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో టికెట్లను ఫైనల్ చేయగా, కొందరు నాయకులు ఆయనను పక్కదారి పట్టించి తమ వారికి టికెట్లు ఇప్పించారనే చర్చ జరిగింది. టికెట్‌లు ఆశించిన రాని వారు నాయకులపై తీవ్ర ఆరోపణలు చేశారు. డబ్బులకు టికెట్లు అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో విస్తృతంగా ప్రచా రం నిర్వహించిన ప్రజలు తిరస్కరించారు.

**నిరాశలో నాయకులు**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో తక్కువ సీట్లు దక్కడంతో పార్టీ నాయకులు తీవ్ర నిరాశకు గురయ్యారు. చైర్మ న్ సీటుపై కన్నేసిన కాంగ్రెస్ నాయకులు ఫలితాలకు ముందుగానే తమ అభ్యర్థులతో వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలించారు. తీరా 11 సీట్లు రావడంతో ఏమి చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. పలు వార్డుల్లో సిట్టింగ్ కౌన్సిలర్లుకౌన్సిలర్లు ఓడిపోయారు. దీంతో క్యాడర్‌లో తీవ్ర ని రుత్సాహం నెలకొన్నది. తాము విజయం పక్కగా గెలుస్తా మనుకున్న వార్డుల్లో ప్రజలు ఆదరించక పోవడంతో నాయకులకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు.

## మహాశివరాత్రికి నిరంతర విద్యుత్ సరఫరా.. పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ వీ గంగాధర్

గ్రావసుఖజుఖశ్రీశ్రీఎ । పెద్దపల్లి, ఫిబ్రవరి15: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని శివాలయాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఎస్ఈ వీ గంగాధర్ తెలిపారు. జిల్లాలోని పలు శివాలయాలకు అందుతున్న విద్యుత్ సరఫరాను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భక్తులు విద్యుత్ ఇబ్బంద పడకూడదని, అంతరాయం లేకుండా విద్యుత సరఫరా చేసేందుకు జాగ్రత్తలు తీసుకున్నామని

# కారు టాప్‌గేర్..

# ఎనిమిది మున్సిపాలిటీల్లో దూసుకెళ్లిన బీఆర్ఎస్

**అధికార పార్టీ కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చిన గులాబీ**

**రెండు నుంచి మూడు మున్సిపాలిటీలకే పరిమితమైన బీజేపీ**

**మంచిర్యాల కార్పొరేషన్‌లోనూ రెండో లార్జెస్ట్ పార్టీ గులాబీ**

**అధికార పార్టీ తర్వాత అత్యధిక ఓట్లు కారుకే..**




**మంచిర్యాల :** మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు టాప్‌గేర్‌లో దూసుకుపోయింది. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరేయడంతోపాటు ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఖానాపూర్, బెల్లంపల్లి మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజార్టీ సాధించింది. హంగ్ ఉన్నప్పటికీ ఈ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ఆధిపత్యం సుస్పష్టమైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది మున్సిపాలిటీల్లో ఐదు చోట్ల బీఆర్ఎస్‌కు తిరుగులేకుండా పోయింది. ఈ ఐదు మున్సిపాలిటీలతోపాటు మ రో మూడు మున్సిపాలిటీల్లోనూ బీఆర్ఎస్ అధికార కాం గ్రెస్‌కు గట్టిపోటీ ఇచ్చింది. మున్సిపల్ ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయో పరిశీలిస్తే.. మొత్తంగా ఎనిమిది ము న్సిపాలిటీల్లో గులాబీ డామినేషన్ కండ్లకు కడుతున్నది. ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ అధికార పార్టీకి దీటుగా జనం బీఆర్ఎస్‌ను ఆదరించారు. దీంతో ఉమ్మడి జిల్లా జనం గుండెల్లో కేసీఆర్ పార్టీ చెరగని ముద్ర వేసింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 30 వేల ఓట్లు సా ధించి సెకండ్ లార్జెస్ట్ పార్టీగా నిలిచి సత్తా చాటింది. ఆదిలాబాద్, భైంసా, నిర్మల్ మూడు మున్సిపాలిటీల్లో మాత్ర మే బీజేపీ ఎక్కువ ఓట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇవి కూడా బీజేపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉండడం గమనార్హం. ఈ ఎన్నికల్లో పడిన ఓట్ల గణాంకాలను నిశితంగా పరిశీలిస్తే.. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి అధికార కాంగ్రెస్ పార్టీతో దాదాపు సమానమైన ఆదరణ ఉన్నట్లు అవగతమైపోతున్నది. రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని స్పష్టమైపోతున్నది.

**మూడు మున్సిపాలిటీల్లో హస్తం కంటే ఎక్కువ**

ఉమ్మడి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీ కంటే అత్యధిక ఓట్లు సాధించింది. బెల్లంపల్లిలో కాంగ్రెస్‌కు 10,724 ఓట్లు వస్తే.. బీఆర్ఎస్‌కు 10,777 ఓట్లు.. కాగజ్‌నగర్‌లో కాంగ్రెస్‌కు 8,066 ఓట్లు వస్తే.. బీఆర్ఎస్‌కు 11,806 ఓట్లు.. క్యాతన్‌పల్లిలో కాంగ్రెస్‌కు 8044 ఓట్లు వస్తే.. బీఆర్ఎస్, సీపీఐ బలపరిచిన అభ్యర్థులకు 11,866 ఓట్లు వచ్చాయి. మరో రెండు చోట్ల హస్తం పార్టీకి బలమైన పోటీ ఇచ్చింది. ఆసిఫాబాద్, ఖానాపూర్‌లో అధికార పార్టీకి ఏ మాత్రం తగ్గకుండా సీట్లు సాధించిన కారు పార్టీ లక్షెట్టిపేట, చెన్నూర్ మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్‌కు గట్టిపోటీ ఇచ్చింది.

**జిల్లాలవారీగా..**

జిల్లాలవారీగా చూసుకుంటే.. ఆసిఫాబాద్ జిల్లాలోని రెం డు మున్సిపాలిటీల్లో అధికార పార్టీని తోసిరాసి బీఆర్ఎస్ ముందంజలో నిలిచింది. ఇక్కడ కాంగ్రెస్‌కు 11,525 ఓట్లు వస్తే.. బీఆర్ఎస్ పార్టీకి 15,226 ఓట్లు వచ్చాయి. బీజేపీ 8,636 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమైంది. మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్‌కు దీటుగా బీఆర్ఎస్‌కు ఓ ట్లు పడ్డాయి. ఈ జిల్లాలో 83,892 ఓట్లు కాంగ్రెస్‌కు రా గా, బీఆర్ఎస్‌కు 55,679 ఓట్లు వచ్చాయి. 32 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. నిర్మల్ జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న భైంసా, నిర్మల్ మున్సిపాలిటీల్లో రెండో స్థానానికి పరిమితమైంది. భైంసాలో ఎంఐఎం, నిర్మల్‌లో కాంగ్రెస్ తొలిస్థానాల్లో ని లిచాయి. ఆదిలాబాద్ జిల్లాలోనూ బీజేపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ మూడు ప్రధాన పార్టీలకు దాదా పు సమానమైన ఓట్లు వచ్చాయి. బీజేపీకి 28,447 ఓట్లు వస్తే కాంగ్రెస్‌కు 25,487, బీఆర్ఎస్‌కు 18,103 ఓట్లు వచ్చాయి. మొత్తంగా ఉమ్మడి జిల్లాలోని పది మున్సిపాలిటీల్లో ఐదు చోట్ల బీఆర్ఎస్, రెండు చోట్ల కాంగ్రెస్, రెండు చోట్ల బీజేపీ, ఒక మున్సిపాలిటీలో ఎంఐఎం స్పష్టమైన ఆధిక్యంతో ఉన్నాయి. బీఆర్ఎస్ దాదాపు ఐదు మున్సిపాలిటీల్లో ఎక్కువ స్థానాలు సాధించడం గులాబీ శ్రేణుల్లో జోష్ నింపింది.

# వీణవంకలో కన్నుల పండువగా శివరాత్రి వేడుకలు..

# పెద్ద ఎత్తున హాజరైన భక్తులు

**వీణవంక :** వీణవంక మండల కేంద్రంలోని అతిపురాతన శివాలయంతో పాటు మండలంలోని నర్సింగాపూర్, వలాపూర్, బేతిగల్, చల్లూరు, ఎలుబాక, మామిడాలపల్లి, రెడ్డిపల్లి, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకొని వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. మండల కేంద్రంలో వెయ్యేళ్ల చరిత్ర కలిగిన అతిపురాతన శివాలయంలో ఆలయకమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రముఖ వేదపండితులు గూడ జగదీశ్వరశర్మ మంత్రాల మధ్య ఉదయం నుండి రాత్రి వరకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు



చెల్లించుకున్నారు. సుమారు 500 జంటలు మహారుద్రాభిషేకంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం అర్ధరాత్రి లింగోద్భవం సమయంలో భక్తులు మారేడుదళాలను శివలింగంపై పెట్టి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు సిరిసాన్విక, సాయిదీక్షితల నృత్యప్రదర్శన అందరినీ అలరించాయి.శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో ఆయా చోట్ల సర్పంచ్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పంతం నెగ్గించుకున్న సీపీఐ తలొగ్గిన కాంగ్రెస్

కొత్తగూడెం కార్పొరేషన్‌కు సంబంధించి ఎట్టకేలకు సీపీఐ పంతం నెగ్గించుకుంది. మేయర్ పదవి తనకే ఇవ్వాలన్న సీపీఐ డిమాండ్‌కు కాంగ్రెస్ తలొగ్గింది. సీపీఐకి బీఆర్ఎస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇవ్వడాన్ని ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా కాంగ్రెస్‌ను సీపీఐ దారిలోకి తెచ్చుకుంది. దీంతో సీపీఐ రాష్ట్ర నాయకుడు పల్లా వెంకటరెడ్డి కాంగ్రెస్ నేతలు, సీఎంతో జరిపిన చర్చలు శనివారం రాత్రి కొలిక్కి వచ్చాయి. మేయర్ పీఠాన్ని సీపీఐ పార్టీకి ఇవ్వడానికి అంగీకరించిన కాంగ్రెస్.. ఒక మెలిక పెట్టింది. మొదటి రెండున్నర సంవత్సరాలు సీపీఐకి, తర్వాత రెండున్నర సంవత్సరాలు కాంగ్రెస్‌కు మేయర్ పదవి ఇవ్వడానికి సీపీఐ అంగీకరించింది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది. సీపీఐ నేత పల్లా వెంకటరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వ్యవహారంపై చర్చలు జరిపారు. సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు రావడంతో మేయర్ పదవిని కైవసం చేసుకోవడానికి అవసరమైన 31 స్థానాల మ్యాజిక్ ఫిగర్‌ను ఇరు పార్టీలు చేరుకోలేకపోయాయి. దీంతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు హంగ్ ఏర్పడింది. సీపీఐకి బీఆర్ఎస్ బేషరతు మద్దతు ప్రకటించడంతో అప్రమత్తమైన కాంగ్రెస్.. సీపీఐని మచ్చిక చేసుకొని మిత్రపక్షాన్ని కాపాడుకునేందుకు మేయర్ పదవిని ఇచ్చేందుకు అంగీకరించింది. అలాగే, డిప్యూటీ మేయర్ పదవిని కూడా మొదటి రెండున్నరేళ్లు కాంగ్రెస్, తదుపరి రెండున్నరేళ్లు సీపీఐ తీసుకునేలా అంగీకారం కుదిరింది. అయితే, ఈ విషయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన పంతం నెగ్గించుకున్నారు.

ఇక ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల్లో మున్సిపల్ చైర్మన్ పదవుల కోసం కాంగ్రెస్‌లో పోరు ప్రారంభమైంది. పాత, కొత్త కాంగ్రెస్ నేతలు ఈ పదవుల కోసం పట్టుబట్టడంతో పలు మున్సిపాలిటీల్లో చైర్మన్ అభ్యర్థులు ఇంకా ఖరారు కాని పరిస్థితి నెలకొంది. సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కావడంతో అక్కడ చైర్‌పర్సన్ పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది. పదవి ఆశిస్తున్న ముగ్గురు మహిళలు తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జనరల్ మహిళకు అవకాశం వచ్చినందున తమ సామాజిక వర్గాలకు ఈ చైర్మన్ పదవి ఇవ్వాలని పలువురు కాంగ్రెస్ నేతలు



మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిసి విన్నవించడంతో రాజకీయం రసవత్తరంగా మారింది. ముగ్గురు మహిళా నేతలు చైర్‌పర్సన్ పదవికి తమ ప్రత్యేక అర్హతలు, సామాజిక వర్గాల అండదండలు వంటి వాటిని ప్రస్తావిస్తూ తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తుండడం విశేషం. ఈ మున్సిపాలిటీ నుంచి కాంగ్రెస్ తరఫున ఎన్నికైన తోట సుజలారాణి, బొంతు సుమలత, రెహమున్నీసా బేగం మధ్య తీవ్రస్థాయిలో పోటీ నెలకొంది. జిల్లాలోని ఇద్దరు మంత్రులు ఒక్కొక్క పేరు చెప్పే అవకాశం ఉంది. సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి మదిలో మరో అభ్యర్థి పేరు ఉందన్న ప్రచారం ఆసక్తి కలిగిస్తోంది. వీరందరినీ పార్టీ ఎలా సమన్వయ పరుస్తుందోనన్న అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

చైర్మన్ల ఎన్నిక..

ఈ నెల 16న మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ల పదవులకు ఎన్నిక ఉండడంతో ఈ నెల 15లోపు చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల ఎంపికను పార్టీ పూర్తి చేస్తుందన్న అభిప్రాయం ఆశావహుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే పలు మున్సిపాలిటీల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులతో ప్రత్యేక క్యాంపులను ఆ పార్టీ నిర్వహిస్తోంది. క్యాంపులకు హాజరైన ఆశావహులు సైతం పార్టీ ముఖ్య నేతల ఆశీస్సుల కోసం చివరి నిమిషం వరకు ప్రయత్నిస్తుండడం విశేషం. ఇక ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో ఈ మున్సిపాలిటీలోనూ భారీ పోటీ నెలకొంది. నలుగురు మహిళలు చైర్‌పర్సన్ అభ్యర్థులుగా ప్రచారం కావడంతో ఈ పదవి ఎవరిని వరిస్తుందన్న అంశం ఉత్కంఠ రేపుతోంది.

పాత, కొత్త కాంగ్రెస్ నేతల మధ్య ఈ పదవి దోబూచులాడే పరిస్థితి ఉందని, కచ్చితంగా పాత కాంగ్రెస్ వారికే ఇవ్వాలంటూ పట్టుబడుతున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే, చైర్‌పర్సన్‌గా తనకే అవకాశమిస్తామంటేనే పోటీ చేశామంటూ మరో మహిళా అభ్యర్థికి చెందిన నేతలు పట్టుబడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ మున్సిపాలిటీలో పార్టీ విధేయులకు, విద్యావంతులకు మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇక, కల్లూరు మున్సిపాలిటీ ఎస్టీ జనరల్‌కు రిజర్వు కావడంతో ఈ మున్సిపాలిటీ నుంచి ముగ్గురు అభ్యర్థులు చైర్మన్ పదవికి కాంగ్రెస్ నుంచి అర్హత సాధించారు. అయితే, వీరిలో పార్టీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గ చూపుతుందన్న అంశం ఆసక్తి కలిగిస్తోంది. ఎస్టీ జనరల్ స్థానమైన కల్లూరు మున్సిపల్ చైర్మన్ పదవిని మహిళకు ఇవ్వాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇద్దరు మహిళలు గెలవడంతో ఇద్దరూ పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎస్టీ జనరల్‌కు అవకాశమిస్తే మోహన్‌నాయక్‌కు అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వైరా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కాగా కాంగ్రెస్ నుంచి విజయం సాధించిన కాపా చంద్రకళ పేరును పార్టీ దాదాపుగా ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ పదవి ఆశించి పోటీ చేసి విజయం సాధించిన కీలక నేత తీవ్రస్థాయిలో ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇక, జనరల్ మహిళకు రిజర్వు అయిన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి ఉప ముఖ్యమంత్రి భట్టికి అత్యంత సన్నిహితుడైన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి లక్ష్మీ తులసి పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి ఆశిస్తున్న వారిలో శేషమ్మ, అనిత, కృష్ణకుమారి, సునీత ఉన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా జూపల్లి శశికళ పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇల్లెందులో బీసీలకు కేటాయించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి కాంగ్రెస్ నుంచి గెలిచిన ముగ్గురు మహిళలు పోటీపడుతున్నారు. ఈ పదవి ఆశిస్తున్న ఒక మహిళా విజేత ఇప్పటికే కాంగ్రెస్ విజేతలతో క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. క్యాంపులో ఉన్న ఒకరిద్దరు మహిళా విజేతలు సైతం పదవి కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.




# పెంపుడు పిల్లుల నుంచి పాఠాలు నేర్చుకున్నా..!

ఆమె వెండితెరపై నటిస్తుంటే ప్రేక్షకులు మంత్రముగ్ధులవుతారు. కెరీర్ పరంగా ఎన్నో శిఖరాలను అందుకున్న ఈ ముద్దుగుమ్మ, వ్యక్తిగత జీవితంలో మాత్రం చాలా సాదాసీదాగా ఉండటానికే ఇష్టపడుతుంది. తన ఇంట్లో ఉండే పెంపుడు పిల్లులే తనకు గురువులని, అవి నేర్పిన పాఠాలే తనను ఈరోజు ప్రశాంతంగా ఉంచుతున్నాయని ఆమె చెబుతోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన చిన్ననాటి వెర్షన్‌కు రాసిన ఒక ప్రేమలేఖ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. స్కూల్ రోజుల్లో ఒక అబ్బాయి కోసం తాను చేసిన పనిని గుర్తు చేసుకుంటూ, తన భర్త గురించి ముందే ఊహించిన ఆ హీరోయిన్ మరెవరో కాదు.. బాలీవుడ్ బ్యూటీ అలియా భట్. ఆమె పంచుకున్న ఆ ఎమోషనల్ అండ్ ఫన్నీ విషయాలు ఏంటో తెలుసుకుందాం.. పిల్లులే నా గురువులు.. అలియా భట్‌కు జంతువులంటే ఎంత ప్రేమో అందరికీ తెలిసిందే. తన ఇంట్లో ఉండే ఎడ్వర్డ్, జునిపెర్ అనే పిల్లులతో ఆమె తరచుగా సమయాన్ని గడుపుతూ ఉంటుంది. తాజాగా ఎస్క్వైర్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లుల నుంచి నేర్చుకున్న పాఠాలను వివరించింది. "మిమ్మల్ని మీరు మరీ సీరియస్‌గా తీసుకోవద్దు. ఎవరి నుంచి ఎలాంటి అంచనాలు పెట్టుకోకండి. మీరు ఎంత తక్కువగా ఆశిస్తే, జీవితంలో అంత తక్కువ నిరాశ చెందుతారు. ప్రశాంతంగా నిద్రపోండి.. అప్పుడే జీవితం బాగుంటుంది" అని అలియా చెప్పుకొచ్చింది. జంతువుల నుంచి నేర్చుకున్న ఈ సరళమైన సూత్రాలే తన సక్సెస్‌కు కారణమని ఆమె నమ్ముతోంది.

అలియాకు ప్రేమలేఖ.. ఈ ఇంటర్వ్యూలో అలియా తన చిన్ననాటి వెర్షన్‌ను ఉద్దేశించి రాసిన ఒక లేఖ అందరినీ ఆకట్టుకుంది. అందులో తన చిన్నప్పటి కలలను వదులుకోవద్దని కోరింది. "చిన్నారి అలియా.. నువ్వు ఎప్పుడూ కలలు కంటూనే ఉంటావని నాకు తెలుసు. దయచేసి కలలు కనడం ఆపకు. నీలో ఉన్న ఆ కలలే నీ అతిపెద్ద శక్తి" అని పేర్కొంది. ఈ మాటలు ఆమె ఎంతటి పట్టుదలతో తన కెరీర్‌ను నిర్మించుకుందో తెలియజేస్తున్నాయి. తన టీనేజ్ రోజుల్లో జరిగిన ఒక చేదు జ్ఞాపకాన్ని అలియా సరదాగా గుర్తు చేసుకుంది. "హైస్కూల్‌లో ఆ మూర్ఖపు అబ్బాయి కోసం ఏడవద్దు. వాడు నీ కన్నీళ్లకు అస్సలు అర్హుడు కాదు. ఒక్క విషయం మాత్రం ప్రామిస్ చేస్తున్నాను.. ఒకరోజు నువ్వు ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ అబ్బాయిని కలుస్తావు. అతను మరెవరో కాదు, నువ్వు రహస్యంగా ఇష్టపడే క్రిష్ (రణబీర్ కపూర్)" అంటూ తన భర్త గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. రణబీర్ పట్ల తనకున్న ప్రేమన అలియా ఈ విధంగా వ్యక్తం చేసింది. మాతృత్వం గురించి మాట్లాడుతూ అలియా ఎంతో ఎమోషనల్ అయ్యింది. తనకు అత్యంత అందమైన కూతురు పుడుతుందని, తన హృదయం ఊహించని విధంగా ప్రేమతో నిండిపోతుందని ఆమె ఆ లేఖలో రాసుకుంది. తన కూతురు రహా గురించి ఒక ప్లేఫుల్ నోట్ లో ఇలా చెప్పింది.. "ఆమె ఒక చిన్న లాయర్ లాగా వ్యవహరించబోతోంది, కాబట్టి నువ్వు ఇప్పుడే సిద్ధంగా ఉండు" అంటూ నవ్వుతూ ముగించింది. కూతురు తెలివితేటలను అలియా ఈ విధంగా ప్రశంసించింది. అలియా భట్ మాటలు వింటుంటే ఆమె ఎంతటి పరిణతి చెందిన వ్యక్తిగా మారిందో అర్థమవుతుంది. పెంపుడు జంతువుల నుంచి నేర్చుకున్న పాఠాలైనా, చిన్నప్పటి చేదు జ్ఞాపకాలను నెమరువేసుకోవడమైనా.. ఆమె నిజాయితీకి అందరూ ఫిదా అవుతున్నారు. మనిషిగా ఎదగాలంటే గతంలోని తప్పులను నవ్వుతూ అంగీకరించాలని అలియా నిరూపించింది.

# నిద్ర పోకపోతే ఏమవుతుంది..? ఈ వ్యాధులు రావడం పక్కా..



ఉరుకుల పరుగుల జీవితంలో మనకు తెలియకుండానే అత్యంత విలువైన నిద్రను కోల్పోతున్నాం. అరచేతిలో మొబైల్, మెదడు నిండా పని ఒత్తిడి.. వెరసి రాత్రిపూట కంటికి కునుకు లేకుండా చేస్తున్నాయి. అయితే నిద్రపోకపోవడం అంటే కేవలం అలసట మాత్రమే కాదు.. అది మీ శరీరాన్ని లోపల నుండి నెమ్మదిగా కాల్చేస్తున్న ఒక నిశ్శబ్ద విషం. నిద్ర సరిగ్గా లేకపోతే ఏ వ్యాధులు వస్తాయంటే.. నేటి ఆధునిక జీవనశైలిలో పని ఒత్తిడి.. మొబైల్ వ్యసనం మన కంటి నిద్రను దూరం చేస్తున్నాయి. రాత్రి ఆలస్యంగా పడుకోవడం, ఉదయాన్నే పరుగుల మీద లేవడం చాలామందికి అలవాటుగా మారింది. అయితే ఈ అసంపూర్ణ నిద్ర మీ శరీరాన్ని లోపల నుండి ఎలా దెబ్బతీస్తుందో తెలిస్తే షాక్ అవుతారు. నిద్రలేమి కేవలం అలసట మాత్రమే కాదు, అది అనేక దీర్ఘకాలిక వ్యాధులకు ఆహ్వానం పలుకుతోంది. ప్రధానంగా ఉదయం లేవగానే తీవ్రమైన నీరసం, రోజంతా చిరాకుగా ఉండటం, దృష్టి కేంద్రీకరించలేకపోవడం, కళ్లు మంటగా అనిపించడం, తల బరువుగా ఉండటం, చిన్న చిన్న విషయాలకే కోపం రావడం, మూడ్ స్వింగ్స్ వంటి లక్షణాలు ఉంటే ఒకవేళ మీరు ఈ సమస్యలు ఎదుర్కొంటుంటే మీ శరీరానికి తగినంత నిద్ర అందడం లేదని అర్థం..గుండె జబ్బుల ముప్పు: నిద్ర లేకపోవడం వల్ల శరీరంలో రక్తపోటు పెరుగుతుంది. ఇది క్రమంగా గుండెపోటు లేదా స్ట్రోక్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడానికి కూడా నిద్రలేమి ప్రధాన కారణం.శరీరంలో ఇన్సులిన్ పనితీరు నిద్రపై ఆధారపడి ఉంటుంది. తగినంత విశ్రాంతి లేకపోతే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపు తప్పుతాయి. ఇది చివరకు డయాబెటిస్‌కు దారితీస్తుంది. మనం సరిగ్గా నిద్రపోనప్పుడు ఆకలిని ప్రేరేపించే హార్మోన్లు యాక్టివేట్ అవుతాయి. దీనివల్ల రాత్రిపూట ఎక్కువగా తినాలనిపించడం, జీవక్రియ మందగించడం జరిగి ఊబకాయం బారిన పడతారు. నిద్ర లేకపోవడం మెదడులోని నరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది తీవ్రమైన ఆందోళన, ఒత్తిడి, నిరాశ వంటి సమస్యలకు మూలకారణం అవుతుంది. శరీరం వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దీనివల్ల తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వంటి ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఉంది.ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనడం అలవాటు చేసుకోండి.పడుకునే గంట ముందు మొబైల్, ల్యాప్‌టాప్ పక్కన పెట్టేయండి.రాత్రిపూట టీ, కాఫీ మానుకోండి. తేలికపాటి భోజనం చేయండి.పగటిపూట కనీసం 30 నిమిషాల నడక లేదా యోగా నిద్ర నాణ్యతను పెంచుతుంది.మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. ప్రతి మనిషికి రోజుకు కనీసం 7 నుండి 8 గంటల× నాణ్యమైన నిద్ర అవసరం. నిద్ర సమస్యలు దీర్ఘకాలం కొనసాగితే, సొంత వైద్యం కాకుండా వెంటనే నిపుణులైన వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. గుర్తుంచుకోండి, మీరు ఇచ్చే విశ్రాంతే మీ రేపటి ఆరోగ్యానికి పెట్టుబడి!

# బ్యూటీ సీక్రెట్ రివీల్ చేసిన సానియా మీర్జా

ఆమె రాకెట్ పట్టి కోర్టులోకి దిగిందంటే ప్రత్యర్థులకు వణుకు పుట్టాల్సిందే. భారత టెన్నిస్ క్వీన్‌గా అంతర్జాతీయ వేదికలపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఆ ధ్రువతార.. ఆట నుంచి విరామం తీసుకున్నా తన ఫిజిక్, గ్లామర్ విషయంలో మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. సాధారణంగా క్రీడాకారులు రిటైర్మెంట్ తర్వాత ఫిట్‌నెస్‌ను పక్కన పెడతారు. కానీ ఈ టెన్నిస్ సెన్సేషన్ మాత్రం మునుపటి కంటే ఇప్పుడు మరింత కాంతివంతంగా, అత్యంత ఆకర్షణీయంగా కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒక బిడ్డకు తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, తన బిజీ షెడ్యూల్‌లో ఇంత పర్ఫెక్ట్‌గా ఎలా మెయింటైన్ చేస్తోంది? తన గ్లోయింగ్ స్కిన్ వెనుక ఉన్న పది రకాల కోరియన్ పద్ధతులు ఏంటి? చర్మం, జుట్టు కోసం ఆమె ఉపయోగిస్తున్న ఆ వింత 'రెడ్ లైట్ థెరపీ' విశేషాలేంటి? టెన్నిస్ స్టార్ సానియా మీర్జా స్వయంగా వెల్లడించిన తన లేటెస్ట్ హెల్త్ అండ్ బ్యూటీ డైరీ ఇప్పుడొక సెన్సేషన్‌గా మారింది. సానియా మీర్జా తన రోజును భారీ బ్రేక్ ఫాస్ట్ తో కాకుండా ఒక 'హెల్తీ షాట్' తో ప్రారంభిస్తుంది. పసుపు, తేనె, నిమ్మరసం, అల్లం, కొన్ని నల్ల గింజలు (బ్లాక్ సీడ్స్) కలిపి తీసుకుంటుంది. "ఇది తాగడానికి అస్సలు రుచిగా ఉండదు కానీ శరీరానికి మాత్రం చాలా మేలు చేస్తుంది" అని సానియా పేర్కొంది. దీని తర్వాత నీటిలో నానబెట్టిన చియా విత్తనాలు, కాఫీ తీసుకుని జిమ్ కు వెళ్తుంది. ఉదయం పూట 3 నుంచి 4 కోడిగుడ్ల తెల్లసొన తీసుకోవడం ఆమెకు అలవాటు. టెన్నిస్ ఆడుతున్నప్పుడు తన డైట్ ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో సానియా వివరించింది. "మునుపు ఆట కోసం నేను కార్బోహైడ్రేట్లు ఎక్కువగా తీసుకునేదాన్ని. ఇడ్లీలు, దోశలు ఇలా ప్రతిదీ తినేదాన్ని. కానీ ఇప్పుడు నా శారీరక శ్రమ 20 శాతానికి పడిపోయింది. అందుకే ఇప్పుడు కార్బోహైడ్రేట్లు తగ్గించి ప్రోటీన్ ఫుడ్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాను" అని సానియా చెప్పింది. ఇప్పుడు న్యూట్రిషనిస్టులు లేకపోయినా, తనే స్వయంగా తన ప్రోటీన్ ఇన్ టేక్ ను పర్యవేక్షించుకుంటోంది. సానియా వర్కవుట్ లో ఇప్పుడు వెయిట్ ట్రైనింగ్ తో పాటు అవుట్‌డోర్ రన్నింగ్ కు ప్రాధాన్యత ఇస్తోంది. సమయం తక్కువగా ఉండటం వల్ల పైలేట్స్ వంటి పద్ధతులను పక్కన పెట్టింది. వాతావరణం బాగున్నప్పుడు రోజుకు 5 నుంచి 7 కిలోమీటర్ల వరకు రన్నింగ్ చేయడం ఆమెకు ఇష్టం. ఈ జిమ్ ట్రైనింగ్, అవుట్‌డోర్ కార్డియో కలయిక వల్ల తన శరీరం దృఢంగా ఉండటమే కాకుండా ఎంతో ఉత్సాహంగా ఉంటుందని ఆమె నమ్ముతోంది. సానియా మీర్జా తన అందం కోసం ఎంతో శ్రద్ధ తీసుకుంటోంది. "నేను ఉదయం 10 రకాలు, రాత్రి 10 రకాల కోరియన్ స్కిన్ కేర్ పద్ధతులను పాటిస్తాను. ఇది కొంచెం వింతగా అనిపించినా నా స్కిన్ కి మాత్రం అద్భుతంగా పనిచేస్తోంది" అని ఆమె నవ్వుతూ చెప్పింది. అయితే ఇందులో మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ అనేవి తన ఫేవరెట్ అని, ఇవి గేమ్ చేంజర్స్ అని సానియా అభిప్రాయపడింది. గడిచిన ఏడాది కాలంగా సానియా 'రెడ్ లైట్ థెరపీ'ని తన దినచర్యలో చేర్చుకుంది. ఇది కేవలం చర్మం కోసమే కాకుండా జుట్టు పెరుగుదలకు కూడా ఎంతో సహాయపడుతుందని ఆమె వెల్లడించింది. రోజు మార్చి రోజు అరగంట పాటు ఈ థెరపీ కింద కూర్చోవడం వల్ల చర్మం రీజువినేట్ అవుతుందని, ఎంతో కాంతివంతంగా మారుతుందని సానియా తన అనుభవాన్ని పంచుకుంది. సానియా మీర్జా ప్రయాణం చూస్తుంటే.. క్రమశిక్షణ అనేది కేవలం ఆటలోనే కాదు, జీవితంలోనూ ముఖ్యమని అర్థమవుతుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా తన ఆహారపు అలవాట్లను, వ్యాయామ పద్ధతులను మార్చుకుంటూ ఆమె అందరినీ ఇన్‌స్పైర్ చేస్తోంది.



# జుట్టు ఆరోగ్యంపై పెరుగుతున్న ఆందోళన..

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో కాలుష్యం, మారిన జీవనశైలి కారణంగా చాలామంది జుట్టు రాలడం మరియు చుండ్రు వంటి తీవ్రమైన సమస్యలతో సతమతమవుతున్నారు. వాతావరణంలోని దుమ్ము, ధూళి వల్ల స్కాల్ప్ ఇన్ఫెక్షన్లకు గురై జుట్టు బలహీనపడటం మనం గమనిస్తూనే ఉన్నాం. మానసిక ఒత్తిడి కూడా జుట్టు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని అశ్రద్ధ చేస్తే జుట్టు ప్యాచుల్లా ఊడిపోయే ప్రమాదం ఉందని వారు విశ్లేషిస్తున్నారు. ఈ సమస్యల నుండి బయటపడటానికి వారానికి ఒకసారి తలకి నూనెతో మసాజ్ చేసుకోవడం ఒక అద్భుతమైన మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి, జుట్టు కుదుళ్లకు కావాల్సిన పోషకాలు అందుతాయి. ఇది కుదుళ్లను దృఢంగా మార్చడమే కాకుండా, చర్మం పొలుసులుగా ఊడిపోవడం మరియు పొడిబారడం వంటి సమస్యలను సమర్థవంతంగా నివారిస్తుంది. తద్వారా జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా పెరగడానికి అవకాశం ఉంటుంది. మరోవైపు, కేవలం మనుషులకే కాకుండా పంటలకు కూడా తెగుళ్ల బెడద తీవ్రంగా ఉంది. ముఖ్యంగా మిరప, టమాటా, క్యాబేజీ వంటి వాణిజ్య పంటలు ఎండుతెగులు బారిన పడి రైతులు నష్టపోతున్నారు. ఈ తెగులు సోకినప్పుడు మొక్కలు అకస్మాత్తుగా వాడిపోయి ఎండిపోతుంటాయి. దీనివల్ల దిగుబడి గణనీయంగా తగ్గిపోయే అవకాశం ఉన్నందున, రైతులు ప్రాథమిక దశలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

పంటల్లో ఎండుతెగులు నివారణకు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని నిపుణులు సూచిస్తున్నారు. లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2 గ్రాముల మెటాలాక్సిల్ + మాంకోజెబ్ మిశ్రమాన్ని కలిపి మొక్కల మొదళ్ల వద్ద పోయడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చు. ఇలా తగిన సమయంలో రసాయన మందులను సరైన మోతాదులో వినియోగిస్తే పంటను కాపాడుకోవచ్చని వారు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు



## బిజినెస్

### పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్.. 593 కిమీ రేంజ్!




టాటా మోటార్స్ ఫిబ్రవరి 20న.. భారతదేశంలో పంచ్ ఫేస్‌లిఫ్టెడ్ ఎలక్ట్రిక్ కారును పరిచయం చేయనుంది. అయితే ఈ కారు లాంచ్ కావడానికి ముందే.. టెస్టింగ్ సమయంలో కనిపించింది. ఇది ఎంత రేంజ్ ఇస్తుందనే విషయం కూడా లీక్ అయింది. ఈ కథనంలో ఆ వివరాలు చూసేద్దాం. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్టెడ్ మోడల్ ఒక ఫుల్ ఛార్జ్‌పై 593.6కిమీ దూరం ప్రయాణిస్తుందని సమాచారం. దీన్నిబట్టి చూస్తే.. కారు చిన్నదే అయినా.. మంచి పర్ఫామెన్స్ ఇస్తుందని తెలుస్తోంది. దీని ధరలను కంపెనీ లాంచ్ సమయంలో వెల్లడించనుంది. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్టెడ్ మోడల్ 25 కిలోవాట్, 35 కిలోవాట్ అనే రెండు బ్యాటరీ ప్యాక్‌లను పొందుతుంది. చిన్న బ్యాటరీ 82 హార్స్ పవర్, 114 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తే.. పెద్ద బ్యాటరీ 122 హార్స్ పవర్, 190 ఎన్ఎమ్ టార్క్ అందిస్తుంది. ఇది 45 కిలోవాట్ బ్యాటరీ ఎంపికలో కూడా లభించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై అధికారిక సమాచారం అందుబాటులో లేదు. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్.. బంపర్ క్లీనర్ లేఅవుట్‌తో రీడిజైన్ చేయబడి ఉండటం చూడవచ్చు. వై షేప్ ఎల్ఈడీ డేటైమ్ రన్నింగ్ లైట్లు ఉన్నాయి. ఛార్జింగ్ స్లాట్ అదే విధంగా ఉంటుంది. ఎయిర్ డ్యామ్ & స్కిడ్ ప్లేట్ కూడా కొంత అప్డేట్ అయ్యాయి. వెనుక వైపు.. ఫుల్ ఎల్ఈడీ లైట్ బార్ కనిపిస్తుంది.

### పిరమల్ ప్లాంట్‌పై అమెరికా అభ్యంతరాలు

**న్యూఢిల్లీ :** పిరమల్ ఫార్మాకు తెలంగాణలో ఉన్న ప్లాంట్‌పై అమెరికా నియంత్రణ మండలి పలు అభ్యంతరాలు వ్యక్తంచేసింది. ఈ నెల 9 నుంచి 13 వరకు హైదరాబాద్‌కు సమీపంలోని సంగారెడ్డి వద్ద ఉన్న ప్లాంట్లో తనిఖీలు చేసిన యూఎస్ హెల్త్ రెగ్యులేటరీ నాలుగు అభ్యంతరాలతో కూడిన ఫామ్ 483ని జారీ చేసినట్లు కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది.

## దేశంలోనే టాప్ 5 టోల్ ప్లాజాలు..

# అత్యధిక వసూళ్లు

భారతదేశంలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై గత ఐదేళ్లలో (2020-21 నుంచి 2024-25 వరకు) సుమారు రూ. 2.27 లక్షల కోట్ల టోల్ వసూళ్లు నమోదయ్యాయి. ఈ వివరాలను కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఇటీవల రాజ్యసభలో వెల్లడించింది. అయితే టాప్ టోల్ ప్లాజాల వివరాలు 2019-20 నుంచి 2023-24 వరకే అందుబాటులో ఉన్నాయి. ఇందులో టాప్ 5 టోల్ ప్లాజాల గురించి తెలుసుకుందాం. ఎన్‌హెచ్-48పై వడోదరభరూచ్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఐదేళ్లలో రూ. 2,043.81 కోట్లు వసూలు చేసింది. పారిశ్రామిక కారిడార్‌గా పేరుగాంచిన ఈ మార్గంలో భారీ వాణిజ్య వాహనాల రాకపోకలు అధికంగా ఉండటం ప్రధాన కారణం. 1

ఎన్‌హెచ్-48పై వడోదరభరూచ్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఐదేళ్లలో రూ. 2,043.81 కోట్లు వసూలు చేసింది. పారిశ్రామిక కారిడార్‌గా పేరుగాంచిన ఈ మార్గంలో భారీ వాణిజ్య వాహనాల రాకపోకలు అధికంగా ఉండటం ప్రధాన కారణం.

ఎన్‌హెచ్-48లో గుర్గావ్‌జైపూర్ విభాగంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,884.46 కోట్ల వసూళ్లతో రెండో స్థానంలో నిలిచింది. ఢిల్లీ-జైపూర్ రహదారిపై ప్రయాణికులు, పర్యాటకులు, సరుకు రవాణా వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. 2

ఎన్‌హెచ్-48లో గుర్గావ్‌జైపూర్ విభాగంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,884.46 కోట్ల వసూళ్లతో రెండో స్థానంలో నిలిచింది. ఢిల్లీ-జైపూర్ రహదారిపై ప్రయాణికులు, పర్యాటకులు,




సరుకు రవాణా వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది.

ఎన్‌హెచ్-16లో ధంకునిఖరగ్‌పూర్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,538.91 కోట్లు వసూలు చేసి మూడో స్థానంలో నిలిచింది. 3ఎన్‌హెచ్-16లో ధంకునిఖరగ్‌పూర్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,538.91 కోట్లు వసూలు చేసి మూడో స్థానంలో నిలిచింది.

ఎన్‌హెచ్-19లో ఇటావాకాన్పూర్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,480.75 కోట్లతో నాల్గవ స్థానంలో ఉంది. 4

ఎన్‌హెచ్-19లో ఇటావాకాన్పూర్ మార్గంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,480.75 కోట్లతో నాల్గవ స్థానంలో ఉంది.

ఎన్‌హెచ్-44పై పానిపట్‌జలంధర్ విభాగంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,314.37 కోట్లు వసూలు చేసి ఐదో స్థానంలో నిలిచింది. 5

ఎన్‌హెచ్-44పై పానిపట్‌జలంధర్ విభాగంలో ఉన్న ఈ ప్లాజా రూ. 1,314.37 కోట్లు వసూలు చేసి ఐదో స్థానంలో నిలిచింది.

# దేశంలో తొలి రోడ్డు - రైలు సొరంగం

అస్సాంలో గోహ్‌పూర్ నుంచి నుమాలీగఢ్ వరకు నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ విలువ ఏకంగా రూ. 18,662 కోట్లు. ఇందులో భాగంగా బ్రహ్మపుత్ర నది కింద దేశంలో తొలి రోడ్డు - రైలు సొరంగం నిర్మించనున్నారు. ఇది కేవలం భారతదేశంలో మాత్రమే కాకుండా.. ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా నిలవనుంది. ప్రస్తుతం.. చీఎ715లోని నుమాలిఘర్ & చీఎ-15లోని గోహ్‌పూర్ మధ్య దూరం 240 కి.మీ. ఇది చీఎ-52లోని సిల్‌ఘాట్ సమీపంలోని కాలియాభంభోరా మీదుగా వెళుతుంది. ఈ ప్రయాణం నుమాలీగఢ్, కాజిరంగ నేషనల్ పార్క్, బిస్వనాథ్ టౌన్ వంటి ప్రాంతాల గుండా సాగుతుంది. కొత్త గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణంతో దూరం & ప్రయాణ సమయం చాలా తగ్గుతుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిని ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్స్ట్రక్షన్ (ఇపిసి) మోడల్ ద్వారా అభివృద్ధి చేయనున్నారు. బ్రహ్మపుత్ర నదికి కింద నిర్మించే ఈ రోడ్డు - రైలు టన్నెల్ ద్వారా.. అస్సాం మాత్రమే కాకుండా అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ & ఇతర ఈశాన్య రాష్ట్రాలకు కూడా పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది. ఈ కారిడార్ 11 ఆర్థిక కేంద్రాలు, మూడు సామాజిక కేంద్రాలు, రెండు పర్యాటక కేంద్రాలు & ఎనిమిది



లాజిస్టిక్ కేంద్రాలకు అనుసంధానంగా ఉంటుంది. అంతే కాకుండా నాలుగు ప్రధాన రైల్వే స్టేషన్లు, రెండు విమానాశ్రయాలు, రెండు అంతర్గత జలమార్గాలతో కూడిన మల్టీ మోడల్ కనెక్టివిటీని ఇది బలోపేతం చేస్తుంది. ఇది సరుకు రవాణా సామర్థ్యం పెంచడానికి మాత్రమే కాకుండా.. ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది.

## సిడ్నీలో అరుంధతి విశ్వరూపం..

# తొలి టీ20లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం!

వరల్డ్‌కప్ విజేతగా తొలి పర్యటనలో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. సిడ్నీ మైదానంలో పేసర్ అరుంధతి రెడ్డి (4-22) నిప్పులు చెరగడంతో ఆస్ట్రేలియాను 133కే కట్టడి చేసిన టీమిండియా.. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 21 పరుగుల తేడాతో గెలుపొందింది. వర్షం అంతరాయం కలిగించన ఛేదనలో ఓపెనర్ షఫాలీ వర్మ(21) రాణించింది. ఆరో ఓవర్ మొదటి బంతికే వాన అందుకోవడంతో భారత్‌ను విజేతగా ప్రకటించారు. అద్భుత విజయంతో మూడు టీ20 సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. స్వదేశంలో వన్డే వరల్డ్‌కప్ పట్టేసి చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు తొలి విదేశీ పర్యటనను ఘనంగా ఆరంభించింది. సొంతగడ్డపై రెచ్చిపోవాలనుకున్న ఆస్ట్రేలియాకూ ఊహించని షాకిస్తూ సిరీస్‌లో ముందంజ వేసింది. సిడ్నీ మైదానంలో టీమిండియా ధాటికి ఆసీస్ హడలిపోయింది. పేసర్ అరుంధతి రెడ్డి(4-22) కెరీర్ బెస్ట్ బౌలింగ్‌తో కంగారూ జట్టును కంగారెత్తించింది.




**పవర్ ప్లేలోనే..**

వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓడిన ఆస్ట్రేలియా స్వదేశంలోనూ భంగపడింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆ జట్టుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్ బేత్ మూనీ(5)ని పవర్ ప్లే క్వీన్ రేణుకా సింగ్(2-14) ఔట్ చేసి ఒత్తిడిలో పడేసింది. దూకుడుగా ఆడుతున్న జార్జియా వోల్(18)ని నాలుగో ఓవర్లో క్రాంతి గౌడ్ వెనక్కి పంపగా.. అక్కడి నుంచి అరుంధతి రెడ్డి(4-22) విజృంభించింది. డేంజరస్ ఫొబే లిచ్‌ఫీల్డ్(26), ఎలీసా పెర్రీ(20), జార్జియా వరేహం(30)లను ఔట్ చేసిన ఈ ఆల్‌రౌండర్ ఆతిథ్య జట్టును కష్టాల్లో పడేసింది. మరో ఎండ్‌లో శ్రీ చరణి(2-14), రేణుకలు చెలరేగడంతో 18 ఓవర్లలో 133కే ఆస్ట్రేలియా ఆలౌటయ్యింది.

వర్షం ముప్పు పొంచి ఉన్నందున స్వల్ప ఛేదనను భారత ఓపెనర్ షఫాలీ వర్మ(21) దూకుడుగా ఆరంభించింది. నికోలా కారీని బాదేస్తూ 6, 4 కొట్టిన తను.. మొలినెక్స్ వేసిన ఐదో ఓవర్లో ఔటయ్యింది. అదే ఓవర్లో జోమీమా రోడ్రిగ్స్(9 నాటౌట్), స్మృతి మంధాన(16 నాటౌట్)లు చెరొక ఫోర్ రాబట్టగా.. డీఎల్ఎస్ ప్రకారం.. అవసరమైన దానికంటే 15 పరుగులు ఎక్కువే చేసింది. ఆరో ఓవర్ తొలి బంతికి జెమీమా బౌండరీ బాదిందో లేదో వాన మొదలైంది. డక్ వర్త్ లెక్కన.. అధిక్యంలో ఉన్న భారత్‌ను అంపైర్లు విజేతగా ప్రకటించారు.

### ఆసీస్ గడ్డపై జూలు విదిల్చిన టీమిండియా..

### తొలి టీ20లో ఘన విజయం




2026 ఆస్ట్రేలియా పర్యటనను భారత మహిళల జట్టు ఘన విజయంతో ప్రారంభించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇవాళ (ఫిబ్రవరి 15) జరిగిన తొలి టీ20లో టీమిండియా 21 పరుగుల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్దతిలో) గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు జూలు విదిల్చారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్‌ను 133 పరుగులకే (18 ఓవర్లలో) కుప్పకూల్చారు. పేసర్లు రేణుకా సింగ్ (4-1-14-2), అరుంధతి రెడ్డి (4-0-22-4), క్రాంతి గౌడ్ (3-0-39-0) నిప్పులు చెరిగే బంతులతో ఆసీస్ ప్లేయర్ల భరతం పట్టారు. స్పిన్నర్లు శ్రీ చరణి (3-0-14-2), దీప్తి శర్మ (2-0-19-1) కూడా సత్తా చాటారు. భారత బౌలర్లలో శ్రేయాంక పాటిల్ (2-0-24-0) ఒక్కరే కాస్త ధారాళంగా పరుగులు సమర్పించుకుంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో జార్జియా వేర్హమ్ (30) టాప్ స్కోరర్ కాగా.. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (26), ఎల్లిస్ పెర్రీ (20), జార్జియా వాల్ (18), నికోలా క్యారీ (12) రెండంకెల స్కోర్లు చేశారు. బెత్ మూనీ (5), ఆష్లే గార్డ్‌నర్ (4), అన్నాబెల్ సదర్‌ల్యాండ్ (3), కిమ్ గార్త్ (2), డార్సీ బ్రౌన్ (1) సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. కొత్త కెప్టెన్ సోఫీ మోలినెక్స్ 6 పరుగులతో అజేయంగా నిలిచింది. అనంతరం భారత్ లక్ష్య ఛేదనకు దిగిన సమయంలో వరుణుడు పలు మార్పులు ఆటంకం కలిగించాడు. జట్టు స్కోర్ 50-1 (5.1 ఓవర్లలో) వద్ద ఉండగా.. భారీ వర్షం ప్రారంభమై, ఎంతకీ తగ్గకపోవడంతో డక్‌వర్త్ లూయిస్ పద్దతిన భారత్‌ను విజేతగా ప్రకటించారు. స్వల్ప లక్ష్య ఛేదనలో షఫాలీ వర్మ (11 బంతుల్లో 21; ఫోర్, 2 సిక్సర్లు) సహజ శైలిలో విరుచుకుపడింది. మ్యాచ్ ఆగిపోయే సమయానికి స్మృతి మంధన (16), జెమీమా రోడ్రిగ్స్ (9) క్రీజ్‌లో ఉన్నారు. షఫాలీ వికెట్ మోలినెక్స్‌కు దక్కింది. ఈ సిరీస్‌లో రెండో టీ20 ఫిబ్రవరి 19న కాన్‌బెర్రా వేదికగా జరుగనుంది.

## స్పోర్ట్స్

### విజృంభించిన హోప్, హోల్డర్..

### సూపర్ 8లో వెస్టిండీస్, నేపాల్ ఔట్..!




పొట్టి ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ విజయాలతో వెస్టిండీస్ సూపర్- 8 చేరింది. లీగ్ దశ మూడో మ్యాచ్‌లో నేపాల్‌ను చిత్తు చేసి నాకౌట్ దశకు చేరిన తొలి జట్టుగా నిలిచింది. జేసన్ హోల్డర్(4-27) విజృంభణతో ప్రత్యర్థిని కట్టడి చేసిన విండీస్.. ఆపై స్వల్ప లక్ష్యాన్ని ఊదిపడేసింది. కెప్టెన్ షాయ్ హోప్(61 నాటౌట్), షిమ్రన్ హిట్‌మైర్ (46 నాటౌట్)లు దంచేయడంతో 15.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది. భారీ విజయం.. మెరుగైన రన్‌రేటుతో కరీబియన్ జట్టు సాధించి సూపర్8లో అడుగుపెట్టగా.. నేపాల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. పొట్టి ప్రపంచకప్‌లో జోరు చూపిస్తున్న వెస్టిండీస్ ఈమధ్యే తమపై సిరీస్ గెలుపొందిన నేపాల్‌ను చిత్తుగా ఓడించింది. 15.2 ఓవర్లలోనే లక్ష్య ఆన్ని చేరుకొని అన్నింటికంటే ముందే సూపర్ 8 దశకు దూసుకెళ్లింది. గత రెండు మ్యాచుల్లో భారీ విజయాలతో టైటిల్ ఫేవరెట్‌గా నిలిచిన విండీస్‌డ ఆదివారం వాంఖడేలో పాల్‌పై 9 వికెట్ల గెలుపుతో నాకౌట్‌కు అర్హత సాధించింది. సీనియర్ ఆల్‌రౌండర్ జేసన్ హోల్డర్(4-27) ధాటికి నేపాల్ బ్యాటర్లు విలవిలలాడారు. ఛేదనలో విండీస్ ఓపెనర్లు బ్రాండన్ కింగ్(22), షాయ్ హోప్(61 నాటౌట్)లు చితక్కొట్టారు. తొలి వికెట్‌కు 44 పరుగులతో శుభారంభిమిచ్చిన ఈ ద్వయాన్ని నందన్ యాదవ్ విడదీసి.. నేపాల్‌కు బ్రేకిచ్చాడు. కానీ, షిమ్రన్ హిట్‌మైర్(46 నాటౌట్) జతగా హోప్ చెలరేగిపోయాడు. వీరిద్దరూ విధ్వంసక ఆటతో నేపాల్ బౌలర్ల ఎత్తులను చిత్తు చేశారు. ఇంకేముంది.. 15.2 ఓవర్లలోనే వెస్టిండీస్ 9 వికెట్లతో జయభేరి మోగించింది.

**దీపేంద్ర ఒక్కడే..**

వరల్డ్‌కప్ సన్నాహక సిరీస్‌లో వెస్టిండీస్‌పై రెచ్చిపోయిన నేపాల్ ఆటగాళ్లు మెగా టోర్నీలో మాత్రం నిరాశపరిచారు. బోణీ కొట్టాలంటే నెగ్గాల్సిన మ్యాచ్‌లో ప్రత్యర్థి బౌలర్లకు దాసోహమయ్యారు. జేసన్ హోల్డర్(4-27) సంచలన బౌలింగ్‌తో వికెట్ల వేట కొనసాగించగా.. నేపాల్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. పవర్ ప్లేలోనే 3 వికెట్లు.. 46కే ఐదు వికెట్లు కోల్పోయిన ఆ జట్టు 133 రన్స్ చేసిందంటే దీపేంద్ర ఐరీ(58) చలవే. సహచరులు విఫలమైనా అతడు హాఫ్ సెంచరీతో రాణించగా.. ఆఖర్లో సోంపాల్ కమి(26 నాటౌట్) మెరుపులతో పోరాడగలిగే స్కోర్ చేసింది.

## కుటుంబ విలువలతో 'రాయుడి గారి తాలుకా'.. ట్రైలర్ విడుదల, మార్చి 6న థియేటర్లలోకి

శ్రీనివాస్ ఉలిశెట్టి, సత్య ఈషా జంటగా తెరకెక్కుతున్న కుటుంబ కథా చిత్రం 'రాయుడి గారి తాలుకా' ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఉలిశెట్టి మూవీస్ బ్యానర్‌పై కొర్రపాటి నవీన్ శ్రీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిత్యశ్రీ, పునర్వికా వేద శ్రీ, నవీన్ శ్రీ, పీజే దేవి, కరణం పేరినాయుడు నిర్మిస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, గ్రామీణ నేపథ్యం కలగలిపిన కథతో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో సుమన్, ఆర్.కే. నాయుడు, సలార్ పూజ, కరణం శ్రీహరి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో వేగంగా పనులు జరుపుకుంటోంది. మ్యూజిక్, ఎడిటింగ్, డబ్బింగ్ వంటి కార్యక్రమాలు పూర్తయ్యే దశకు చేరుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను 'బంగార్రాజు' ఫేమ్ దర్శకుడు కళ్యాణ్ కృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. ట్రైలర్‌లో కుటుంబ బంధాలు, భావోద్వేగాలు, గ్రామీణ జీవనశైలి ప్రధానంగా కనిపించడంతో ప్రేక్షకుల్లో సినిమాపై ఆసక్తి పెరిగింది. ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో కళ్యాణ్ కృష్ణ మాట్లాడుతూ "ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా మంది ద్వారా విన్నాను. ఇటీవల కాలంలో ఇలాంటి స్వచ్ఛమైన కుటుంబ కథలు అరుదుగా వస్తున్నాయి. టీమ్ అందరికీ నా బెస్ట్ విషెస్" అని అభినందించారు. హీరో, నిర్మాత ఉలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఇది పూర్తి కుటుంబ చిత్రమే. కుటుంబ విలువలను తెలియజేసే మంచి సందేశాత్మక సినిమా అవుతుంది. ప్రతి వర్గ ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందించాం. మార్చి 6వ తేదీన సినిమాను విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం" అని తెలిపారు. గ్రామీణ నేపథ్యంతో కుటుంబ బంధాల ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా రూపొందుతున్న 'రాయుడి గారి తాలుకా' ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి స్పందన పొందుతోంది. భావోద్వేగాలు, కుటుంబ అనుబంధాలు, వినోదం కలబోసిన ఈ చిత్రం మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుండటంతో కుటుంబ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.



## 'జన నాయగన్' విడుదలపై అనిశ్చితి కోర్టు, సెన్సార్ అడ్డంకులతో విజయ్ చివరి చిత్రం ఆలస్యం



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కెరీర్‌లో చివరి చిత్రంగా ప్రచారం పొందుతున్న పొలిటికల్ థ్రిల్లర్ జన నాయగన్ పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. రాజకీయ నేపథ్యం, సామాజిక అంశాల మేళవింపుతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దర్శకుడు హెచ్. వినోద్ రూపొందిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఖంచీ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటిస్తుండగా, హీరోయిన్‌గా పూజా హెగ్డే, కీలక పాత్రలో మమితా బైజు కనిపించనున్నారు. సంగీతాన్ని యువ సంచలనం అనిరుధ్ రవిచందర్ సమకూర్చడం ఈ చిత్రానికి మరో ప్రధాన ఆకర్షణగా మారింది. మొదట ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ భావించినప్పటికీ, సెన్సార్ ప్రక్రియలో తలెత్తిన సమస్యలతో రిలీజ్ వాయిదా పడింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కొన్ని సన్నివేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా మత విభేదాలకు దారితీసే అంశాలు, భద్రతా దళాలు మరియు విదేశీ శక్తుల ప్రస్తావనపై స్పష్టత అవసరమని సూచించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం సినిమాను రివైజింగ్ కమిటీకి పంపినా ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది.




## జగపతి బాబేనా అని అడిగితే కాదని చెప్పా

సింపుల్ లైఫ్‌ని లీడ్ చేసే అదికొద్ది మంది నటుల్లో ఒకరు జగపతి బాబు. ఒప్పుడు హీరోగా మెప్పించిన ఆయన.. ఇప్పుడు విలన్ పాత్రలతో అదరగొట్టేస్తున్నారు. అలాగే పలు చిత్రాల్లో సహాయ నటుడిగా కొనసాగుతున్నారు. అయితే హీరోగా ఉన్నప్పుడు ఎలా ఉండేవాడో ఇప్పుడు కూడా అలానే ఉన్నాడు. ఆయన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. షూటింగ్ అయితేపోతే చాలు.. సాధారణ వ్యక్తిలాగే జీవిస్తాడు. సమయం దొరికితే ఒక్కడే రోడ్డుపై నడచుకుం టూ వెళ్తాడు. చుట్టూ ఉన్నవాళ్లతో సరదాగా మాట్లాడతాడు. అంతేకాదు సెట్‌లో కూడా చాలా అల్లరి చేస్తాడని తోటి నటీనటులు చెబుతుంటారు. మెమోరీస్‌గా ఉండాలంటూ కొన్ని అల్లరి పనులు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయట. తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను చేసిన అల్లరి పనుల గురించి చెప్పాడు జగపతి బాబు. షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లిన ప్రతిసారి ఏదో ఒక అల్లరి పని చేసి పోలీసు స్టేషన్‌కి వెళ్లి వచ్చేవారట. సెట్‌లో ఉన్నవాళ్లకు కచ్చితంగా మద్యం అందించేవాడట. అలా ఓసారి అమెరికాకి వెళ్లి.. మద్యం మత్తులో గ్యాంబ్లింగ్ ఆడారట. అక్కడ డబ్బులు వచ్చిన ప్రతిసారి గట్టిగా అరుస్తూ డాన్స్ చేస్తే.. చివరకు పొగపెట్టి గదిలో నుంచి బయటకు పంపేశారని, అది తనకో స్వీట్ మెమోరీ అని అంటున్నాడు జగపతి బాబు.

### బస్సు ఎక్కితే గుర్తుపట్టలేదు

సాధారణ మనిషిలాగానే బతకడం నాకు ఇష్టం. అందుకే వీలు దొరికనప్పుడల్లా సరదాగా బయటకు వెళ్తుంటాను. 'కబడ్డీ కబడ్డీ'సినిమా షూటింగ్ సమయంలో ఓ రోజు ఎర్రబస్సు ఎక్కితే..ఒక్కరు కూడా గుర్తుపట్టలేదు. రాజోలులో షూటింగ్ జరుగుతున్న సమయంలో.. నా షూట్ అయిపోగానే నడుచుకుంటూ వెళ్లి ఆర్టీసీ బస్సు ఎక్కా. నా వెనక సిబ్బంది కూడా ఎక్కింది. నన్ను ఎవరూ గుర్తు పట్టలేదు. కాసేపయ్యాక గుసగుసలు మొదలయ్యాయి. జగపతి బానేనా.. జగపతి బానేనా అని ఒకరినొకరు అడుక్కుంటున్నారు. నేను మాత్రం సైలెంట్‌గా ఉన్నా. ఒకరు చూసి.. 'నువ్వు జగపతి బాబువే కదా' అని అన్నారు. నేను వెంటనే కాదని చెప్పా. వాళ్లు సైలెంట్ అయిపోయారు. మా హోటల్ దగ్గర బస్సు ఆగగానే.. దిగేసి 'నేను జగపతి బాబునే' అంటూ గట్టిగా నవ్వుకుంటూ హోటల్‌లోకి వెళ్లిపోయా. ఇలాంటి అల్లరి పనులు చాలానే చేశా' అని జగపతి బాబు చెప్పుకొచ్చాడు.



## భారీ అంచనాల మధ్య విడుదలకి సిద్ధంగా ఉన్న 'పెద్ది'

### బుచ్చిబాబు బర్త్‌డే రోజు నిరాశపరిచారుగా..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ పెద్దిపై ప్రేక్షకుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. 'ఉప్పెన'తో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్‌లో మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. గ్రామీణ వాతావరణం, భావోద్వేగాలు, యాక్షన్ మేళవింపుతో వస్తున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. విభిన్న పాత్రల సమాహారంగా రూపొందుతున్న ఈ సినిమా కాస్టింగ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ దక్కించుకోగా, తాజాగా ఫిబ్రవరి 15న దర్శకుడు బుచ్చిబాబు సనా జన్మదినం సందర్భంగా మేకర్స్ ఓ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలోని విజువల్స్, ఫ్రేమింగ్, యాక్షన్ షాట్స్ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయంటూ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా రామ్ చరణ్ లుక్ మాస్ అండ్ ఇంటెన్స్‌గా ఉండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. ప్రతి సన్నివేశం కోసం దర్శకుడు పడుతున్న శ్రమ స్పష్టంగా కనిపిస్తోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ రోజు సినిమా సెకండ్ సాంగ్ విడుదల అవుతుందని అంతా అనుకున్నారు. కాని స్పెషల్ వీడియోతో సరిపెట్టారు. మరి రెండో సాంగ్ ఎప్పుడు విడుదల చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఇక చిత్రానికి సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తుండటం ఈ సినిమాకు మరో పెద్ద ప్లస్‌గా మారింది.



## ధురంధర్ ఫస్ట్ ఛాయిస్ నాగార్జున? స్పందించిన హీరో



గతేడాది చివర్లో వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సినిమా ధురంధర్. మౌత్ టాక్‌తోనే క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.1350 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లోనూ దుమ్ము దులుపుతోంది.

### అక్షయ్‌పై సర్వత్రా ప్రశంసలు

రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్ కీలక పాత్రలు పోషించారు. సినిమా రిలీజయ్యాక అందరికన్నా ఎక్కువగా అక్షయ్ పేరే మారుమోగిపోయింది. అతడి స్వాగ్, డ్యాన్స్, లుక్స్ జనాలకు విపరీతంగా నచ్చేసింది. రెహ్మాన్ డకాయిట్‌గా అక్షయ్ అదరగొట్టేశాడని ప్రశంసలు లభించాయి.

### స్పందించిన నాగ్

అయితే రెహ్మాన్ పాత్ర కోసం అక్షయ్ కంటే ముందు నాగార్జునను సంప్రదించారని ఓ వార్త ఫిల్మ్‌దునియాలో వైరలవుతోంది. తాజాగా ఈ ప్రచారాన్ని కింగ్ నాగ్ కొట్టిపారేశాడు. ధురంధర్ సినిమా కోసం తనను సంప్రదించలేదని కుండ బద్దలు కొట్టాడు. ఒకవేళ తనకు అవకాశం ఇచ్చుంటే బాగుండేదని అభిప్రాయపడ్డాడు. ధురంధర్ మూవీ చాలా బాగుందన్నాడు. ఆదిత్య ధర్ దర్శకత్వం అదిరిపోయిందని, అతడి ముందు సినిమా ఉరి: ద సర్జికల్ స్ట్రైక్ కూడా తనకు ఎంతగానో నచ్చిందని ప్రశంసించాడు. సినిమాలో అందరూ బాగా నటించారని, అక్షయ్ ఖన్నా అద్భుతంగా యాక్ట్ చేశాడని మెచ్చుకున్నాడు. ధురంధర్ సీక్వెల్ కూడా మరింత బ్లాక్‌బస్టర్ అవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ధురంధర్ 2 మూవీ మార్చి 19న విడుదలవుతోంది.

## 'స్వయంభూ' టీజర్‌పై చర్చ రగిలించిన నిఖిల్ పోస్ట్ ఎవరిని ఉద్దేశించి ఆ కామెంట్ చేశాడు

టాలీవుడ్‌లో థ్రిల్లర్ సినిమాలతో తనకంటూ ప్రత్యేక మార్కెట్ సంపాదించుకున్న యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ ప్రస్తుతం భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్వయంభూ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఇటీవల విడుదలై మంచి స్పందన దక్కించుకుంది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకోవడంతో సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. అయితే టీజర్‌కు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్‌తో పాటు మరో అంశం టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టీజర్‌ను ఎణ= క్వాలిటీలో మళ్లీ అప్‌లోడ్ చేసిన సందర్భంగా నిఖిల్ చేసిన ఒక కామెంట్ చర్చకు దారితీసింది. యూట్యూబ్ గ్లిట్జ్‌ల వల్ల టీజర్‌ను మళ్లీ అప్‌లోడ్ చేశాం అని పేర్కొన్న ఆయన, చివర్లో "రీసెంట్‌గా వచ్చిన ఒక సినిమాలా మా చిత్రంలో ఎలాంటి ూ× వినియోగించలేదు అని స్పష్టంగా చెప్పడం విశేషంగా మారింది. ఈ ఒక్క కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. నిఖిల్ ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారనే దానిపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. ఇటీవల విడుదలైన కొన్ని సినిమాల్లో విజువల్ ఎఫెక్ట్స్, డీప్‌ఫేక్ టెక్నాలజీ, ూ× టూల్స్ వినియోగంపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యకు ప్రాధాన్యం పెరిగింది. దీంతో "నిఖిల్ ఏ సినిమాను టార్గెట్ చేశాడు?" అన్న ప్రశ్న సినీ వర్గాల్లో వినిపిస్తోంది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా చేసిన కామెంట్ అయినా, ఇది ఇండస్ట్రీలో టెక్నాలజీ వినియోగంపై మరోసారి చర్చ మొదలయ్యేలా చేసింది. కొందరు నిఖిల్ పారదర్శకతను ప్రశంసిస్తుండగా, మరికొందరు ఇది అవసరం లేని పోలిక అని అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి టీజర్ కంటే ఎక్కువగా నిఖిల్ చేసిన ఈ ూ× వ్యాఖ్యే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.'స్వయంభూ' సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరిగిన వేళ, ఈ వివాదం కూడా చిత్రానికి అదనపు ప్రచారం తీసుకువచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దర్శకబృందం మాత్రం కంటెంట్ క్వాలిటీ, విజువల్ గ్రాండియర్‌పైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. రిలీజ్ డేట్‌పై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,